




# విజయభాను








విశాఖపట్నం, మంగళవారం 11-02-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 133 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## 'బీమ్స్' బీచ్‌గా రిషికొండ అభివృద్ధి

### బీచ్ పర్యాటకుల సౌకర్యాలకు పెద్దపీట

### రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ: విశాఖపట్నంలోని రిషికొండ బీచ్‌కు మహర్దశ పట్టబోతోంది. దేశంలోని 13 బీచ్‌లను అంతర్జాతీయ స్థాయి బీచ్‌లుగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన బీచ్ ఎన్విరాన్‌మెంట్ & ఈస్థటిక్స్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (బీమ్స్) ప్రాజెక్ట్‌లో రిషికొండ బీచ్‌కు చోటు దక్కినట్లు పర్యావరణ శాఖ ప్రకాష్ జవదేకర్ సోమవారం రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు. ప్రాచీన కోస్తా పర్యావరణాన్ని పరిరక్షిస్తూ పర్యావరణహిత బీచ్‌లుగా పర్యాటకలను ఆకర్షించే బీచ్‌లను రూపొందించడం బీమ్స్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మంత్రి తెలిపారు. దేశంలోని కోస్తా తీరం కలిగిన రాష్ట్రాలలోని 13 బీచ్‌లను ఈ కార్యక్రమం కోసం గుర్తించినట్లు ఆయన చెప్పారు. అందులో ఆంధ్రప్రదేశ్‌లోని రిషికొండ బీచ్ ఒకటి అని అన్నారు. బీచ్ పర్యాటకుల సౌకర్యాలకు పెద్ద పీట వేస్తారు. బయో టాయిలెట్ల నిర్మాణం, ఆధునిక స్నానాల గదులు, శుద్ధి చేసిన తాగు నీరు, పాత్‌వేస్, సీటింగ్ సౌకర్యాలు, గొడుగుల కింద కూర్చోవడానికి వీలుగా చెక్క కుర్చీలు, పిల్లల ఆట స్థలాలు, ఫిట్‌నెస్ పరికరాలు, ఫస్ట్ ఎయిడ్ స్టేషన్, క్లోక్ రూమ్ సౌకర్యం, వాహనాల పార్కింగ్ స్థలం, బీచ్ లేఔట్, సైనేజ్‌లు వంటి సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఆయన చెప్పారు. నీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించుకోవడానికి వీలుగా గ్రేవాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను నెలకొల్పుతారు. వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను, సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సీసీటీవీ నిఘా ఉంటుంది. భద్రత కోసం ప్రత్యేకంగా గార్డులు,

తరువాయి 2లో..

## పంటకు కనీస మద్దతు ధరకే

# రైతు భరోసా కేంద్రాలు

- విత్తనాలు, పురుగు మందులు, ఎరువులకు ప్రభుత్వం గ్యారెంటీ
- మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా బ్యాంకుకే నగదు బదిలీ
- 9 గంటలపాటు రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం
- జాతీయ సంస్థల సహకారం మాకు ఎంతో కీలకం
- ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి



రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు కు సాయి ఫౌండేషన్ వారి..తో పాటు పలు సంస్థల సహకారంతో ఆయా సంస్థల ప్రతినిధులు తో అవగాహన ఒప్పందం

అమరావతి: రైతుకు నష్టం వచ్చే పరిస్థితుల్లో ప్రభుత్వం జోక్యం చేసుకుని ధాన్యం కొనుగోలు చేస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ కారణంగా మార్కెట్లో పోటీ పెరిగి.. రైతుకు మంచి ధర లభించే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. అయినప్పటికీ.. సరైన ధర రాకపోతే రైతు భరోసా కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధరలతో రైతులను ఆదుకుంటామని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పుల దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. వివిధ అంశాల్లో విజ్ఞాన మార్పిడి, శిక్షణ రైతు భరోసా కేంద్రాల ఏర్పాటులో పలు జాతీయ సంస్థలతో ప్రభుత్వం సోమవారం అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంది. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ... రైతు భరోసా కేంద్రాలు ఆకాశమే హద్దుగా పనిచేస్తాయని పేర్కొన్నారు. నేచురల్ ఫార్మింగ్‌కు సంబంధించి మరికొన్ని సంస్థల భాగస్వామ్యాన్ని తీసుకోవాలన్నారు.

అగ్రి మార్కెటింగ్ అంశాలపై కూడా ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యాన్ని తీసుకోవాలని

తరువాయి 2లో..

# విద్యుత్ చార్జీల మోత

- కొత్త విద్యుత్ టారిఫ్ రేట్లు
- 500 యూనిట్లలోపు పెంపు వర్తించదు
- దాటితే యూనిట్ రూ. 9.5 నుంచి 9.55




అమరావతి : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) సోమవారం కొత్త విద్యుత్ టారిఫ్‌లను ప్రకటించింది. 500 యూనిట్లలోపు గ ృహ వినియోగ దారులకు టారిఫ్ రేట్లను పెంచలేదు. 500 యూనిట్లకు పైబడిన వారికి యూనిట్ ధరను రూ.9.05నుంచి 9.95కు పెంచింది. ప్రతి నెలకు ఆ నెలలోని

తరువాయి 2లో..

## తప్పు చేసిన వారికి

# శిక్ష తప్పదు

- అన్ని ప్రాంతాల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యం
- పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం : అవినీతి ఆరోపణలకు సంబంధించి ఒక అధికారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుందని పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. మరో అధికారిపైనా ఐటీ శాఖ దర్యాప్తు చేస్తోందని వెల్లడించారు. దీన్ని కూడా టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు రాజకీయం చేయాలనుకుంటు న్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటే కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్న చంద్రబాబు.. ఐటీశాఖ దర్యాప్తులపై మాత్రం నోరు మెదపడం లేదని ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన విశాఖపట్నంలోని వైకాపా ప్రధాన కార్యాలయంలో అనకాపల్లి

తరువాయి 2లో..

## నకిలీ టికెట్లతో నిలువుదోపిడీ



తిరుమల: తిరుమలలో కేటుగాళ్ల చేష్టలు మితిమీరిపోతున్నాయి. నకిలీ టికెట్లను అమాయక భక్తులకు విక్రయిస్తూ వారిని నిలువుదోపిడీ చేస్తున్నారు. తాజాగా వెలుగు చూసిన నకిలీ అభిషేకం టికెట్ల వ్యవహారం తిరుమలలో కలకలం రేపుతోంది. టీటీడీ విజిలెన్స్ అధికారులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1 వద్ద తనిఖీలు చేస్తుండగా ఈ నకిలీ టికెట్ల బాగోతం బయటపడింది. శ్రీవారి అభిషేకం టికెట్లను పోలి ఉన్న నకిలీ టికెట్లతో క్యూలైన్‌లో నిలబడ్డ 14 మంది భక్తులను విజిలెన్స్ విజిలెన్స్ అధికారులు గుర్తించారు. వారిని తనిఖీ చేయగా ఓ ముఠా దగ్గర కొనుగోలు చేసిన నకిలీ అభిషేకం టికెట్లతో లైన్‌లో ప్రవేశించారని తెలిసింది. చెన్నైకి చెందిన ముఠా 14 నకిలీ టికెట్లను రూ.73 వేలకు విక్రయించినట్లు తెలుస్తోంది. ఇక ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యవసాయ రంగంలో విప్లవాత్మక అడుగులు

**11 సాంకేతిక సంస్థలతో ఎంవోయూ**

**ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 147 అగ్రి ల్యాబ్స్**

**13 జిల్లా స్థాయి ల్యాబ్స్‌ను ఏర్పాటు**

**వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు**

అమరావతి: దేశంలోనే పేరుగాంచిన 11 సాంకేతిక సంస్థలతో ఎంవోయూ ఒప్పందాలు కుదిరాయని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు వెల్లడించారు. సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమక్షంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక అడుగులు వేస్తున్నామ న్నారు. ఎంఎస్ స్వామినాథన్, ఐకార్‌తో పాటు మొత్తం 11 సంస్థలతో ఒప్పందాలు

తరువాయి 2లో..






# వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం

## అభివృద్ధి అంటే.. భూముల విక్రయం కాదు



విశాఖపట్నం: దేశంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాల్లో శ్రీకాకుళం, విజయనగరం, కడప, అనంతపురం ఉన్నాయని మద్యపాన నిషేధ ప్రచార కమిటీ చైర్మన్ పి.లక్ష్మణరెడ్డి అన్నారు. పరిపాలన వికేంద్రీకరణ ద్వారానే ఆంధ్రప్రదేశ్‌లో అభివ ృద్ధి సాధ్యమని ఆయన తెలిపారు. జిల్లాలోని పబ్లిక్ లైబ్రరీలో జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో 'వికేంద్రీకరణతోనే సమాజ ప్రగతి' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే ప్రాంతం అభివ ృద్ధిగా అడుగులు వేస్తే భవిష్యత్తులో వేర్పాటువాద ఉద్యమాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రాజధాని కోసం రూ. లక్షా 50 వేల కోట్లు అవసరం అవుతుంది. అంత పెద్ద మొత్తం ఒకే చోట వెచ్చించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ చదవండి: వికేంద్రీకరణతోనే సమాజ ప్రగతి

విశాఖలో ఎగ్జిక్యూటివ్ రాజధాని ఏర్పాటు చేస్తే కేవలం ఐదు నుంచి పది వేల కోట్లతో రాజధాని నిర్మాణం పూర్తవుతుందని లక్ష్మారెడ్డి వివరించారు. విశాఖకు ఉన్న నైసర్గిక స్వరూపాన్ని బట్టి రాజధానిగా ఏర్పాటు చేస్తే.. ప్రపంచంలోనే ఉన్నత స్థాయి నగరంగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. గతంలో అమరావతి గ్రాఫిక్ చూపించి కోట్లాది రూపాయల విలువ చేసే భూములను కొందరు స్వాధీనం చేసుకున్నారని ఆయన మండిపడ్డారు. అభివ ృద్ధి అంటే భూముల విక్రయం, విలువ ద్వారా సాధ్యం కాదని లక్ష్మణరెడ్డి తెలిపారు.

అదేవిధంగా ఈ సదసస్సులో పాల్గొన్న ప్రొఫెసర్ కేసీ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి ఎప్పుడు భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా చేయాలన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి రింగ్ రోడ్డు నిర్మించినప్పుడు కొందరు నవ్వారని.. ఇప్పుడు అది హైదరాబాద్ ప్రజలకు జీవనాధారం అయిందని గుర్తు

తరువాయి 2లో..

# నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను 33/11కెవి పీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు ఎబి స్విచ్ మరమ్మత్తులు కారణంగా ఈ రోజు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రెవిన్యూ లే అవుట్, ఎం జె ఆర్ లే అవుట్, ఇండియన్ బుల్స్, ఆర్టీసీ డిపో, మోగదారమ్మ గుడి ప్రాంతం, వికలాంగుల కాలనీ, సైబర్ వ్యాలీ, పాత మధురవాడ మెట్ట, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, మిధిలాపురి వుడా కాలనీ, షిపియర్డ్ కాలనీ తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజినల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినదిగ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# చురుగ్గా పంట కాలువల అభివృద్ధి

కోటవురట్ల : మండలం కైలాసపట్నంలో పంట కాలువల అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. కాలువల్లో పూడిక పేరుకుపోవడం వల్ల నీరు ప్రవహించడంలేదు. ఈ కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారు. అభివృద్ధి పనులను చేపట్టాలని ఉపాధి హామీ అధికారులను అడిగినప్పటికీ పట్టించుకోకపోవడంతో ఈ సమస్యను మాజీ సర్పంచ్ సిద్దాబత్తుల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన నుంచి పొక్లెయిన్ సహాయంతో కాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగించి అభివృద్ధి చేస్తున్నారు.

# ఎస్ఐ పై కలెక్టరుకు పిర్యాదు

అచ్యుతాపురం : మాఘపౌర్ణమి జాతర ఉత్సవాలు సందర్భంగా ప్రోగ్రాము పెట్టేందుకు అనుమతి కోరగా ఎస్ఐ అనుమతి ఇవ్వకుండా తమపై కేసులు పెడతామని బెదిరించారని దీని పై కలెక్టరుకు పిర్యాదు చేసినట్లు పూడిమడక జనసేన నాయకులు ఎరిపల్లి కాసులు సోమవారం తెలిపారు.

మాఘపౌర్ణమి జాతర సందర్భంగా గత సంవత్సరం ప్రోగ్రాము పెట్టామని అలాగే ఈ సంవత్సరం ప్రోగ్రాము పెడదామని ఎస్ఐను అనుమతి కోరగా తమకు అనుమతి ఇవ్వకుండా , అధికార పార్టీ వారికి అనుమతి ఇచ్చారన్నారు . తమకు మద్దతుగా స్థానిక ప్రజలు అడిగినందుకు తమను స్టేషన్ కు పిలిపించి బెదిరించినట్లు తెలిపారు . తమను బెదిరించిన ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేసినట్లు తెలిపారు .

## ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి దేవుడు అనే కార్యక్రమం నిర్వహిస్తున్నాము

### జిల్లా ధర్మ ప్రచారక్ కిల్లో గంగాధర్

అనంతగిరి : సమర సత్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమ వారం మండల కేంద్రము అనంతగిరి లో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ప్రతి గ్రామంలో ఉండే ప్రతి ఇంటికి దేవుడు అనే కార్యక్రమం నిర్వహించాలని చెప్పడం జరి గింది. అలాగే నూతన దేవాలయాలు నిర్మాణం కోసం చర్చించడం జరిగింది ఈకార్యక్రమంలో జిల్లా ధర్మప్రచారక్ కిల్లో గంగాధర్, మరియు, మండల ధర్మ ప్రచారక్ పల్లంశింహాచలం, మరియు మండల కన్వీనర్లు, సహకన్వీనర్లు, పత్రికా రిపోర్టర్లు, ఉపమండల కన్వీనర్లు అనంతగిరి గ్రామ పెద్దలు మండల వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నాణ్యతా లోపం ఉంటే సహించేది లేదు

## పంచాయితీరాజ్ డిఇ రఘనాధ్‌రావు



పరవాడ : పరవాడ మండలము తాణాం, పరవాడ తదితర గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న సచివాలయాలును పంచాయితీ రాజ్ డిఇ వి.రఘనాద్ రావు సందర్శించారు. అనంతరము అయన స్థానిక విలేఖర్లుతో మాట్లడుతూ సచి వాలయాలు, రహ దార్లు నిర్మాణములో నాణ్యతలోపము ఉంటే ఎటువంటి వారినైనా సహించేదిలేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఎఇ సుదాకర్, వర్క్ ఇన్స్ పైక్టర్ రాము తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ



దేవరాపల్లి : నులి పురుగుల నిర్మూలనకు మండలంలోని వేచలం, దేవరాపల్లి పి.హెచ్.సి ల వైద్య అధికారులు బి. హారిక, ఎస్. లలిత,నులి పురుగుల నిర్మూలన మందులు పంపిణీ చేశారు. దేవరాపల్లి వైద్యాధికారి మాట్లాడుతూ, పీహెచ్సీ పరిధిలో 5756 మందికి డి వార్మింగ్ మాత్రలు పంపిణీ చేయాల్సి ఉండగా సోమవారం 4348 మందికి ఈ నులి పురుగుల నివారణ మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

కొన్ని పాఠశాలలు సెలవులు కావడంతో ఈ మందులు వారికి కూడా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వేచలం వైద్యాధికారి బి. హారిక, పిహెచ్సి పరిధిలో 2312 మందికి డి వార్మింగ్ మాత్రలు వేయవలసి ఉండగా 2126 మంది విద్యార్థులకు ఈ మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ, భోజనం ముందు చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి అని, బయట మల విసర్జన చేయకూడదని, మరుగుదొడ్లు తప్పక ఉపయోగించాలని, ఇలా కొన్ని ఆరోగ్య సూత్రాలను విద్యార్థులకు తెలియజేశారు.

# మహప్రభో కాలుష్య భారీ నుండి మాగ్రామాన్ని కాపాడండి

## బీజేపీ కార్యవర్గసభ్యులు బొద్దపు వెంకట రమణ



పరవాడ: మండలములోని బొద్దపువాని పాలెం గ్రామ ప్రజలు కాలుష్యకోరల్లో చిక్కు కున్నారని, కాలుష్య భారి నుండి మా గ్రామాన్ని కాపాడాలనీ బిజెపి కార్యవర్గ సభ్యులు బొద్దపు వెంకటరమణ తెలిపారు. సోమవారము విజయభాను ప్రతినిదితో అయన మాట్లడుతూ చుట్టప్రక్కల కంపెనీలు నుండి వెలవడే కాలుష్యం వల్ల గ్రామ ప్రజలు అందరూ తీవ్ర ఇబ్బందులును ఎదుర్కోంటున్నారనీ అయన తెలిపారు. ఈ కాలుష్యము వలన ప్రజలు అనేక రోగాలు బారిన పడతున్నారనీ తెలిపారు.గతంలో స్పందనలో కూడా ఈ కాలుష్యము పై ఫిర్యాదు చేశామని తెలిపారు. సంబందిత అధికారులు స్పందించి ఈకంపెనీలుపై చర్యలు తీసుకోవాలని అయన అన్నారు. అధికారులు నుండి ఎటువంటి స్పందన లేకపోతే కంపెనీలు ఎదుట ధర్నా చేపడుతామని ఈ సందర్భంగా అయన తెలిపారు.

# ఘనంగా ముగిసిన ఉమామహేశ్వరిదేవి తీర్థాలు

- వైభవంగా ఐదు రోజులు ఉత్సవాలు - ఎడ్ల పరుగు ప్రదర్శనకు తరలివచ్చిన జనం
- చివరి రోజు తీర్థంతో కిక్కిరిసిన దేవరాపల్లి



దేవరాపల్లి :మండల కేంద్రం దేవరాపల్లిలో గత ఐదు రోజుల నుంచి శ్రీ ఉమామహేశ్వరి దేవి (తీర్థ )కల్యాణ మహొత్సవాలు అత్యంత వైభవంగా సాగాయి. బిస్మ ఏకాదశి నాడు బుధవారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఆదివారం రాత్రి అమ్మవారి ఊరేగింపుతో ఘనంగా ముగిశాయి. మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించు కున్నారు. ఐదు రోజులు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆదివారం చివరి తీర్థం కావడంతో భక్తులు, బంధువులతో గ్రామం కళకళలాడింది. రోడ్లు అన్ని కిక్కిరిసిపోయాయి. రాత్రికి గ్రామ పురవీధుల్లో ఆలయ కమిటీ సౌజన్యంతో ఆయా వీధి కమిటీల సహకారంతో భారీ సైటింగ్ లతో పలు సాంస్కృతిక కార్య క్రమాలు జరిగాయి. అదే విధంగా మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా స్థాయి ఎడ్ల బళ్ళ పరుగు ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు హాజరై ఈ పోటీల్లో గెలిపొందిన విజేతలకు భారీ నగదు బహుమతులు అంద జేశారు.

ఈ పోటీల్లో ప్రధమ బహుమతి పరవాడ నాయుడు 25 వేలు, రెండో బహుమతి అద్దేపల్లి పాలవెల్లి, చుక్కపల్లి 20 వేలు, మూడో బహుమతి సిద్ది వినాయక, దండి సురవరం 15 వేలు, నాలుగో బహుమతి మారిడిమాంబ, కుంద్రం 10 వేలు, ఐదో బహుమతి బంగారమ్మ తల్లి, తుమ్మికాపల్లి 6 వేలు రూపాయలు గెలుపొందాయి. ఈ ఉత్సవాలను విజయవంతం చేసిన గ్రామ ప్రజలుకు ఉమా మహేశ్వరీ దేవి ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

# రాష్ట్రం సర్వనాశనానికి జగన్ పూనుకున్నారు : ఎమ్మెల్యే చినరాజప్ప



పెద్దాపురం: పెద్దాపురం నియోజకవర్గంలో 600 వృద్ధాప్య పింఛన్లుకోత, రేషన్‌కార్డులలో 2వేలు కోత విధించి అందరికి అందవలసిన సంక్షేమ పధకాలలో కోత విధించి, వేధిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సర్వత్ర తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతున్నదని పెద్దాపురం శాసనసభ్యులు, మాజీ హోంమంత్రి చినరాజప్ప అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద విలేకర్లతో మాట్లాడుతూ, నియోజకవర్గం ప్రజలకు పింఛన్లు, రేషన్‌కార్డులు, పాఠశాలలో అమ్మఒడి పథకాలు అందక అనేకమంది లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గత టీడీపీ పాలనలో ఎవ్వరికి సంక్షేమ పధకాలలో కోత విధించలేదని, జగన్ మాత్రం పధకాల పేరు చెప్పి, వివిధ రకాల కోతలు విధించి, వారిని తొలగించడం, చాలా బాధాకరమని చినరాజప్ప అన్నారు. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 6లక్షల పెన్షన్లు తొలగించడం జరిగిందని వివరించారు. రానున్న రోజులలో రాష్ట్రం ఆదాయం లేక, ఖర్చులు విపరీతంగా పెరిగి సర్వనాశనానికి దారి తీసే పరిస్థితి కనబడుతున్నదని చినరాజప్ప తెలిపారు. ఆదాయ వనరులు లేక, పరిశ్రమలు రాక, రాష్ట్రం తీవ్ర ఇబ్బంది పడడం దురదృష్టకరమని అన్నారు. ఈ సందర్భంగా 'విజయభాను' రిపోర్టర్ చినరాజప్పను ప్రశ్నిస్తూ చీఫ్ ఏ.బి.వెంకటేశ్వరరావు సస్పెన్షన్ గురించి వివరణ కోరారు. ఈ సందర్భంగా చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో తెలుగుదేశం పాలనలో పనిచేసిన 170మంది పోలీసు అధికారులకు విధుల నుండి తప్పించి ఉంచారని, వారికి జీతాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి తక్షణ సమాచారం అందించే ఇంటిలిజెన్స్ చీఫ్ ఎ.బి.వెంకటేశ్వరరావుని సస్పెండ్ చాలా అన్యాయమని అన్నారు. ఆయన న్యాయపోరాటానికి సిద్ధపడ్డారని, ఈ సస్పెన్షన్‌ని నేను తీవ్రంగా ఖండిస్తున్నానని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# పంటకు కనీస మద్దతు ధరకే రైతు భరోసా కేంద్రాలు

సూచించారు.

**మీతో భాగస్వామ్యం ఎంతో ముఖ్యం..**

"అధికారంలోకి రాగానే గ్రామ స్థాయిలోకి పరిపాలనను తీసుకెళ్లడానికి అనేక ప్రయత్నాలు చేశాం. గ్రామ, వార్డు సచివాలయాలను ప్రతి 2వేల జనాభాకు ఏర్పాటు చేశాం. ప్రతి యాభై ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమించాం. వివక్ష లేకుండా, అవినీతి రహితంగా, నిర్దేశిత సమయంలోగా సర్వీసులను అందిస్తున్నాం. లబ్దిదారుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రజలముందే ఉంచుతున్నాం. వీటికి అనుబంధంగా 11,158 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. జూన్ నాటికి మొత్తం అన్ని రైతు భరోసా కేంద్రాలు అందుబాటులోకి వస్తాయి. అగ్రికల్చర్ అసిస్టెంట్లు, హార్టికల్చర్ అసిస్టెంట్లు, వెటర్నరీ, ఆక్వా అసిస్టెంట్లు కూడా ఈ రైతు భరోసా కేంద్రాల్లో ఉంటారు. నాణ్యమైన విత్తనాలు, నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచుతాం. నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా దెబ్బతింటున్నారు. రైతు భరోసా కేంద్రాల్లో లభించే విత్తనాలు, పురుగు మందులు, ఎరువులకు ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుంది. సేంద్రీయ వ్యవసాయం, నేచురల్ ఫార్మింగ్‌పైన రైతులకు శిక్షణ ఇస్తాం. ఉత్తమ యాజమాన్య విధానాలను అందుబాటులోకి తీసుకొస్తాం. పంట వేసేముందే పంటకు కనీస మద్దతు ధర ప్రకటిస్తాం. రైతు భరోసాకేంద్రాలకు వివిధ అంశాల్లో స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ఉండాలి. అదే విధంగా పశువులకు మంచి వైద్య సేవలు అందాలి. రాష్ట్రంలో 50శాతం మంది రైతులు 1.25 ఎకరాల కన్నా తక్కువ విస్తీర్ణం ఉన్నవారే. 70శాతం రైతులు 1 హెక్టారు కన్నా తక్కువ విస్తీర్ణం ఉన్నవారే. రైతు భరోసా ద్వారా ప్రతి రైతు కుటుంబానికీ ఏడాదికి రూ.13500 ఇస్తున్నాం. ఈ రూపంలో దాదాపుగా 80శాతం పెట్టుబడి ఖర్చు ఇస్తున్నాం. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా నగదు బదిలీ ఇస్తున్నాం. ఈ డబ్బును బ్యాంకులు మినహాయించకుండా అన్ ఇంకబర్డ్ బ్యాంకు ఖాతాల్లోకి వేస్తున్నాం. రైతులు కట్టాల్సిన పంటబీమాను ప్రభుత్వమే చెల్లిస్తుంది. 60 శాతం ఫీడర్లలో 9 గంటలపాటు రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.

ఈ జులై నాటికి మిగిలిన ఫీడర్లలో కూడా అందించడానికి ముమ్మరంగా చర్యలు తీసుకుంటున్నాం. గ్రామ సచివాలయాల వ్యవస్థ సమూల మార్పులకు నాంది పలుకుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో విప్లవానికి ఇవన్నీ దోహదపడతాయి. జాతీయ సంస్థల సహకారం మాకు ఎంతో కీలకం. మీతో భాగస్వామ్యం చాలా ముఖ్యం. పరిపాలనను గ్రామ స్థాయిలో తీసుకెళ్లడానికి చాలా ఉపయోగపడుతుంది"అని సీఎం జగన్ పేర్కొన్నారు.

# 'బీమ్స్' బీచ్‌గా రిషికొండ అభివృద్ధి

వాచ్ టవర్లు, లైఫ్ గార్డులను ఏర్పాటు చేయడం కూడా జరుగుతుందని చెప్పారు.

**18 జాతీయ రహదారులకు అభివృద్ధి పనులు 5 వేల కోట్లతో ప్రణాళికలు**

ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సుమారు 15 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 18 జాతీయ రహదారుల ప్రాజెక్ట్ పనులు చేపట్టినట్లు కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ జయరామ్ గడ్కరీ సోమవారం రాజ్యసభలో వెల్లడించారు. జాతీయ రహదారుల విస్తరణ, అభివృద్ధితోపాటు మరో 10 వేల కోట్ల రూపాయల వ్యయంతో రెండు వరసల రహదారుల అభివృద్ధి, కనెక్టివిటీ, రోడ్డు ఓవర్ బ్రిడ్జల నిర్మాణ పనులకు సంబంధించి 38 ప్రాజెక్టలను చేపట్టినట్లు తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణాన్ని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) చేపట్టగా మిగిలిన 38 ప్రాజెక్టలను రాష్ట్ర ప్రభుత్వ విభాగమైన పీడబ్ల్యూడీకి అప్పగించినట్లు చెప్పారు. జాతీయ రహదారుల ప్రాజెక్టలకు సంబంధించి అనేక చోట్ల పనులు కొనసాగుతున్నాయి.

# విద్యుత్ చార్జీల మోత

విద్యుత్ వినియోగంపైనే ఈ వర్గీకరణ ఉండేందుకు ఏపీఈఆర్సీ ఆమోదం తెలిపింది. ఇక వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించేందుకుగాను రూ.8,353.58కోట్లను విద్యుత్ సంస్థలకు చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 18శాతం ఎక్కువ సబ్సిడీ పెరిగింది. సబ్సిడీ పెంచడంతో అదనంగా 18లక్షల మంది వ్యవసాయదారులకు లబ్ది చేకూరనుంది. 500 యూనిట్లలోపు గృహ వినియోగదారులకు తక్కువ ధరకు విద్యుత్ సరఫరా కోసం రూ.1707.07 కోట్లను సబ్సిడీ రూపంలో విద్యుత్ సంస్థలకు చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించింది.

# తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు

ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్‌తోపాటు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీ శాఖ దర్యాప్తులపై ఎల్లో మీడియా కూడా స్పందించడం లేదన్నారు. తప్పు చేసింది ఎవరైనా బాధ్యత వహించాల్సిందేనని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి టీడీపీ నేత అయ్యన్నపాత్రుడికి అవసరం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని బొత్స చెప్పారు. ఓటుకు కోట్లు కేసులో పట్టుబడ్డ చంద్రబాబు దొంగలా హైదరాబాద్ నుంచి పారిపోయి వచ్చారని విమర్శించారు. రాజధానిపై వ్యాపారస్తులతో కలిసి నారాయణ కమిటీ వేశారని మండిపడ్డారు. రూ. లక్షా 9వేల కోట్లతో ఒక ప్రాంతాన్నే అభివృద్ధి చేస్తే ఎలా అని ప్రశ్నించారు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఏం చేసినా రియాల్టీగా ఉంటుందన్నారు. ఐదేళ్లలో హైదరాబాద్‌కు ధీటుగా విశాఖను తయారు చేయాలనే సంకల్పంతో ఉన్నట్టు వెల్లడించారు. విశాఖ జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 47వేల 13 మంది ఇళ్లపట్టాల లబ్ధిదారులు ఉన్నారని బొత్స తెలిపారు. ఇళ్ల పట్టాల కోసం 10 మండలాల పరిధిలో భూసేకరణ చేపట్టామని.. ఇప్పటివరకు 6వేల 116 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించామని చెప్పారు. అసైన్డ్ భూములపై సాగు హక్కు మాత్రమే ఉంటుందన్నారు. ఇళ్ల పట్టాల భూముల సర్వే కోసం.. రెవెన్యూ, సర్వే, అటవీశాఖతో కూడిన 38 బృందాలు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. 6 వేల 116 ఎకరాల్లో 58 ప్లాట్లు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే 25 బ్లాక్‌లు ప్రభుత్వానికి ఇచ్చారని.. మిగిలిన బ్లాక్‌లు కూడా త్వరలోనే పూర్తవుతాయని అన్నారు. విశాఖలో పేదలందరికీ ఇళ్ల పట్టాలిస్తామని స్పష్టం చేశారు. ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి ఇవ్వాలన్నదే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని గుర్తుచేశారు.

**విశాఖలో బలవంతపు భూసేకరణ అవాస్తవం..**

విశాఖపట్నంలో బలవంతపు భూసేకరణ జరిగిందనే వార్తల్లో వాస్తవం లేదని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. భూములు ఇవ్వనివారి దగ్గరి నుంచి భూసేకరణ చేయడం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైనవారందరికీ పెన్షన్లు ఇస్తున్నామని చెప్పారు. గతంతో పోల్చుకుంటే 6 లక్షల పెన్షన్లు పెరిగాయని గుర్తుచేశారు. అనర్హులుగా గుర్తించిన 4 లక్షల మంది పెన్షన్లను మళ్లీ తనిఖీ చేయాలని ఆదేశించామన్నారు. వారిలో అర్హులుగా తేలినవారికి 2 నెలల పెన్షన్లు ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారని వెల్లడించారు.

# వ్యవసాయ రంగంలో విప్లవాత్మక అడుగులు

జరిగాయని తెలిపారు. ఈ సంస్థలు వ్యవసాయరంగానికి కావాల్సిన సాంకేతిక సహాయం, సలహాలు ఇస్తాయన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి విస్తరణను గ్రామ స్థాయికి తీసుకు వెళ్లాలన్నదే ముఖ్య ఉద్దేశం అన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాలకు ఈ సంస్థల సేవలు అందుతాయని, అదే విధంగా వీరి ద్వారా శిక్షణ కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు చెప్పారు. మరో నాలుగేళ్లలో ఆక్వా, బయోఫెస్టిసైడ్ వంటి కీలక విభాగంలోను త్వరలో ఎంఓయూతో ఒప్పందాలు జరగనున్నట్లు తెలిపారు. మున్ముందు ప్రతి పంటకు సలహాల కోసం నిపుణులతో ఒప్పందాలు జరుగుతాయన్నారు. సీఎం జగన్ రైతులకు ఇచ్చే సేవలో నాణ్యత ఉండాలని ఆదేశించినట్లు తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి 66 శాతం ఉన్న వ్యవసాయాన్ని వృద్ధి చేయాలని సీఎం జగన్ చెప్పారన్నారు. ఇప్పుడు ఒప్పందం చేసుకున్న సంస్థలు పైలెట్ రీసెర్చ్ చేపడతాయని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 147 అగ్రి ల్యాబ్స్, 13 జిల్లా స్థాయి ల్యాబ్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

చెన్నైలోని ఎంఎస్ స్వామినాథన్ ఫౌండేషన్‌తో పాటు.. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్-న్యూఢిల్లీ, సాయిల్ సైన్స్ డివిజన్-న్యూఢిల్లీ, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్-హైదరాబాద్, సెంట్రల్ ఫెర్టిలైజర్ క్వాలిటీ కంట్రోల్, శిక్షణ సంస్థ-ఫరీదాబాద్, నేషనల్ సీడ్ రీసెర్చ్, శిక్షణ సంస్థ-వారణాశి, సెంట్రల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ డ్రైల్యాండ్ అగ్రికల్చర్-హైదరాబాద్, నేషనల్ డెయిరీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్-కర్నాల్, ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్-ఉత్తర్‌ప్రదేశ్, బెంగుళూరుకు చెందిన సదరన్ రీజనల్ యానిమల్ డిసీజ్ డయాగ్నోస్టిక్ ల్యాబ్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ యానిమల్ హెల్త్ అండ్ వెటర్నరీ బయోలాజికల్స్, ఐసీఏఆర్ సీఐఎఫ్ఏ సంస్థలతో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకోనుంది.

# వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం

చేశారు. పేరుకు అమరావతి రాజధాని అయినా రాజధాని ఎక్కడో దూరంగా ఉందన్నారు. శివరామకృష్ణన్ కమిటీలో ఎక్కడా అమరావతి ప్రస్తావన లేదని ప్రొఫెసర్ కేసీ రెడ్డి తెలిపారు. చాలా కమిటీ నివేదికల్లో అమరావతి రాజధాని నిర్మాణం వలన ఇబ్బందులు ఉన్నాయని ప్రస్తావించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. విశాఖను అభివృద్ధి చేయలన్నది సీఎం జగన్ ఆలోచన అని.. విశాఖ ప్రజలు అభివృద్ధి ఎవరు చేసినా ఆహ్వానిస్తారని ప్రొఫెసర్ కేసీ రెడ్డి తెలిపారు.

ఈ సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్ కేఎస్ చలం మాట్లాడుతూ.. 1953లోనే విశాఖలో రాజధాని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన జరిగిందని ఆయన గుర్తు చేశారు. నర్మదా, గోదావరి నదుల జలాలు విశాఖ తూర్పు కనుమల్లోని నీరని అన్నారు. గోదావరి జిల్లాలో రెండో పంటకు సీలేరు నీరే ఆధారమని ఆయన చెప్పారు. గోదావరి పుష్కరాలలో నీరు లేనప్పుడు.. చంద్రబాబు నాయుడు స్నానం చేసిన నీరు సీలేరు నుంచి విడిచిపెట్టినవని ఆయన గుర్తు చేశారు. ఆంధ్రుల రాజధానిగా అమరావతి, కర్నూలు, విశాఖను అభివృద్ధి చేస్తే అభ్యంతరాలు ఏమిటని ప్రొఫెసర్ కేఎస్ చలం ప్రశ్నించారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతాలు ఉత్తరాంధ్రలో ఉన్నాయని.. విశాఖ కేంద్రంగా రాజధాని ఏర్పాటు నిర్ణయాన్నిఉత్తరాంధ్ర ప్రజలు స్వాగతిస్తున్నారని కేఎస్ చలం తెలిపారు.

# హరిత విశాఖే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ప్రతి విద్యార్ధి ప్రకృతి ఆధారంగా పంటలు పండించేందుకు కృషి చేయాలి
- విశాఖలో పచ్చని చెట్లు, చల్లని వాతావరణమే లక్ష్యంగా కృషి చేస్తాం
- స్వచ్ఛతా కార్యక్రమాన్ని విద్యార్థి దశలోనే అలవరచుకోవాలి
- జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం: హరిత విశాఖే లక్ష్యంగా పచ్చదనం పరిఢవిల్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన పిలుపునిచ్చారు.

సోమవారం ఆమె జాలారిపేట జివిఎంసి పాఠశాలలో "మిద్దెతోట" (రూఫ్‌టాప్ గార్డెన్)ను మట్టి గోలాల్లో మొక్కలు నాటి, విత్తనాలు వేసి ప్రారంభించారు. గ్రీన్ చాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటి అవి పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. పచ్చదనం పరిఢవిల్లేందుకు విద్యార్ధి దశనుండే కృషి చేయడం అవసరం అన్నారు. రసాయనాలు లేని కూరగాయలు, ఆకుకూరలు పండించుకుని భుజించడం ప్రస్తుతకాలంలో ప్రతి ఒక్కరూ చేయవలసిన పని.

ప్రధానంగా గూళ్ళు పెట్టే పక్షులకు ఆహారాన్నిచ్చే పచ్చని దేశీయ చెట్లు పెంచడం చాలా అవసరం. మనం పీల్చే గాలి, త్రాగేనీరు, తినే ఆహారం అన్ని ప్రకృతి నుండే వస్తున్నాయని, వాటిని కాపాడుకోవలసిన బాధ్యత మనమీదే ఉందన్న విషయం విద్యార్ధి దశలోనే వారికి అర్ధం కావాలన్నారు. ఇంట్లో వచ్చే తడిచెత్తను ఎరువుగా మార్చుకోవాలన్నారు. ఆ ఎరువుతో మొక్కలు బలంగా పెరిగేందుకు వినియోగించవచ్చున్నారు. విద్యార్థులు స్వయంగా ప్రకృతి ఆధారిత వ్యవసాయం ద్వారా కూరగాయలు పండించడం, చెస్తే పరోక్షంగా పట్టణం స్వచ్ఛతకు మారుపేరుగా మారుతుందన్నారు.

విద్యాసంస్థల చుట్టూ చెట్లను పెంచడం వల్ల ఉపాధ్యాయులకు, చదువుకునే విద్యార్ధులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండి, ఒత్తిడి తగ్గుతుందన్నారు.

కమిషనర్ ఉపవిద్యాశాఖ అధికారి డి.శ్రీనివాసరావుతో మాట్లాడుతూ అన్ని విద్యాసంస్థలలో గ్రీన్ క్లైమేట్ టీమ్, పర్యావరణ మార్గదర్శి వైశాఖి, రోటరీ కపుల్స్‌తో కలసి పర్యావరణం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు ఒక ప్రధాన అంశంగా విద్యార్ధులకు నేర్పేందుకు ఏర్పాట్లు చేయమన్నారు. రోటరీ కపుల్స్ నుంచి వచ్చిన శోభన ప్రకాష్, కె.సుధ పలు విద్యా సంస్థల్లో వర్షపు నీరు భూమిలోనికి ఇంకేందుకు ఇంకుడు గొయ్యలు తవ్వుతామని, మిద్దె తోటలు పెంచడానికి అవసరమైన ఏర్పాట్లు చెస్తామని, నిర్మాణాలు చేపడతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ విశ్వనాథ సన్యాసిరావు, ఉద్యానవన శాఖ అధికారి ఎమ్ దామోదర్, స్కూల్ సూపర్‌వైజర్ కృష్ణవేణి, ఎన్ సాంబశివరావు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రీన్ క్లైమేట్ టీమ్, పర్యావరణ మార్గదర్శి సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రధమ ప్రాధాన్యతనివ్వండి

**జివియంసి స్పందనకు 179 పిర్యాదులు**

**కమిషనర్ డా.జి.సృజన**

విశాఖపట్నం: జివియంసి కమిషనర్ డా.జి.సృజన స్పందన కార్యక్రమంలో ఈ రోజు ఫిర్యాదుదారులనుండి ఫిర్యాదులను స్వీకరించారు. అవి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించియున్నారు. అదేవిధంగా ఫిర్యాదు పరిష్కారం అయిన తరువాత ఆ విషయాన్ని ఫిర్యాదు దారుకు తెలియజేయడంతోబాటు స్పందన రిజిష్టర్‌లో నమోదు చేయాలని వివరించారు. జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మరియు జోనల్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి మొత్తం 179 ఫిర్యాదులు అందాయి. పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 78, ఒకటవ జోన్‌కు సంబంధించి 12, మూడవ జోన్‌కు సంబంధించి రెండు, నాలుగవ జోన్‌కు సంబంధించి 7 , ఐదవ జోన్‌కు సంబంధించి 63, ఆరవ జోన్‌కు సంబంధించి 15, అనకాపల్లి జోన్‌కు సంబంధించి రెండు ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 44, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి17 , ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 41, యుసిడి విభాగానికి సంబంధించి 25, జె.డి మరియు ఎఫ్ఎ అండ్ ఎఓ (ఎఫ్ఎసి) కు సంబంధించి 7, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 26, ఇతరులకు సంబంధించి 18 పిర్యాదులు అందాయి.

## డయల్ యువర్ కమిషనర్‌కు 21 ఫిర్యాదులు

విశాఖపట్నం: జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 21 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ డా.జి.సృజన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి రెండు, రెండవ జోన్‌కు సంబంధించి నాలుగు, మూడవ జోన్‌కు సంబంధించి రెండు, నాలుగవ జోన్‌కు సంబంధించి నాలుగు, ఐదవ జోన్‌కు సంబంధించి ఐదు, ఆరవ జోన్‌కు సంబంధించి ఒకటి, అనకాపల్లి జోన్‌కు సంబంధించి రెండు, ప్రాజెక్టు డైరక్టరు (యుసిడి) విభాగంకు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# తొలగించిన పింఛన్లు తక్షణమే పునరుద్ధరించాలి

**టిడిపి నాయకుల ధర్నా**



భీమునిపట్నం : పింఛన్లు తొలగించిన అర్హులైన లబ్ధిదారులతో సోమవారం స్థానిక భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు అద్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ ఒక్క చాన్స్ ఇవ్వండి అని ప్రజలను మభ్యపెట్టి అడిగినందుకు ఒక్కసారి అవకాశం ఇస్తే మా జీవితాలను సర్వనాశనం చేశారని గగ్గోలు పెడుతున్నారని, కొత్త పింఛన్లు ఇస్తున్నామని చెప్పి రాష్ట్ర వ్యాప్తంగా ఏడు లక్షల పాత పింఛన్లు పనికిమాలిన కారణాలు చెప్పి తొలగించారని, దివ్యాంగులు, వ ృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మత్స్యకారులు ఈ విధంగా పింఛన్లు మీద ఆధారపడి జీవిస్తున్న వారి పింఛన్లు తొలగించి ఆయా కుటుంబాలను రోడ్డున పడేశారని,ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ నెలలో ఆపిన పింఛన్లు పునరుద్ధరించాలని లేని పక్షంలో పింఛన్ల లబ్ధిదారుల తరపున తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటో చూపిస్తామని చెప్పారు.

భీమిలి రూరల్ అధ్యక్షుడు డి.ఏ.ఎన్. రాజు మాట్లాడుతూ. పంచాయితీ కార్యాలయాలకు రంగులు వేయడానికి, వాలంటీర్లుకు నెలకు ఐదు వేలు రూపాయలు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉంటాయి గాని పేద ప్రజలకు పింఛన్లు ఇవ్వడానికి డబ్బులు ఉండవని, ఇది మంచిది కాదని, త్వరలోనే ప్రజాగ్రహాన్ని చవిచూస్తారని హెచ్చరించారు.

మాజీ జడ్.పి.టి.సి.సరగడ అప్పారావు మాట్లాడుతూ పింఛన్లు మీద ఆధారపడి బ్రతుకుచున్న వీరితో ఆట్లాడటం దేవుడు కూడా క్షమించడని అన్నారు.

తగరపు వలస డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి మాత్రం సంక్షేమ పథకాలు తొలగించి దేశంలోనే రికార్డు స ృష్టిస్తున్నారని చెప్పారు. సమావేశం అనంతరం పార్టీ కార్యాలయం నుండి నాయుకులు కార్యకర్తలు బయలుదేరి స్థానిక ఎం.పి.డి.ఓ కార్యాలయం లో ధర్నా నిర్వహించి ఎంపిడిఓ వెంకట రమణ కి ఆపిన పింఛన్లు ను తిరిగి ఇవ్వాలని భీమిలి మాజీ మండలాధ్యక్షురాలు యరబాల క ృష్ణవేణి, టీడీపీ నాయుకులు అనిల్ ప్రసాద్, పాసి నర్సింగరావు, కారి అప్పారావు, రవ్వ వెంకటరావు, కనకల అప్పలనాయుడు, వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మారోజు సంజీవకుమార్, పుక్కళ్ళ లక్ష్మీ కుమారి, పైడిపల్లి నర్సింగరావు, ఊళ్ళ దుర్గారావు, నమ్మి శ్రీరామ్, రాజగిరి రమణ, అప్పికొండ నూకరాజు, ,బుత్తల అప్పారావు, డెక్కతి సూర్యనారాయణ, దాసరి వెంకటేష్, వియ్యపు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆమోదం పొందిన లేఔట్లలో మౌలిక వసతులు అభివ ృద్ధి చేయని సంస్థలపై చర్యలు

**మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు**



సిరిపురం: విఎంఆర్డిఏ నుండి ఆమోదం పొంది నిర్దేశిత గడువు లోగా మౌలిక వసతులు అభివ ృద్ధి చేయని సంస్థలపై చర్యలు తీసుకోవాలని మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి విఎంఆర్డిఏ అనుమతి పొందిన లేఔట్ నందు ప్లాట్లు కొన్నబ్యాంక్ ఉద్యోగులు తమ లేఔట్ నందు ఎలాంటి మౌలికవసతుల అభివ ృద్ధి జరగలేదని, యజమానికి నోటిస్ లు ఇచ్చినా స్పందన లేదని, మొర్టగేజ్ ప్లాట్లను అమ్మివేసి అభివ ృద్ధి చేయాలని కోరుతూ వినతిని సమర్పించారు. కమిషనర్ స్పందిస్తూ నిబంధనల మేరకు అభివ ృద్ధి చేయని యజమానులకు నోటిస్ లిచ్చి తగు చేర్యాలు తీసుకోవాలని చీఫ్ అర్బన్ ప్లానర్ సురేశ్ కు సూచించారు. సోమవారం స్పందనకు 18 దరఖాస్తులు అందాయి. వీటిలో ప్లానింగ్ విభగానికి 10, ఎస్టేట్ విభగానికి 5 రాగా, అడ్మినిస్ట్రేషన్ అండ్ అలాట్మెంట్ విభగానికి 3 దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులను ఆయా విభాగాధిపతులకు పంపుతూ క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని అధికారులకు కమిషనర్ కోటేశ్వర రావు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో విఎంఆర్డిఏ అదనపు కమిషనర్ డా.మనాజిర్ జిలానీ సామూన్ సెక్రెటరీ శ్రీనివాస్, ఎస్.ఈ రామ్మోహన్ రావు, చీఫ్ అర్బన్ ప్లానర్ సురేష్, ఎస్టేట్ అధికారి లక్ష్మణ మూర్తి , చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరిప్రసాద్, ఈఈ లు , ప్లానింగ్ అధికారులు తదితరులు హాజరైనారు.

# వైకాపా కార్యాలయాన్ని వదిలి టీడీపీ కార్యాలయాన్ని కూల్చివేయడం దారుణం

భీమునిపట్నం: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించేవిధంగా పరిపాలన చేస్తుందని టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు ఆవేదన వ్యక్తం చేసారు. విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో జరిగిన పరిణామం చూస్తుంటే ఇలాంటి వాతావరణం విశాఖపట్నం కి పాకిందనిపిస్తుందని చెప్పారు.

పద్మనాభంలో ఎన్.టి.ఆర్, వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహాల ఆవరణలో ఇరుపార్టీల వారు పార్టీ కార్యాలయాల ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు కేవలం తెలుగుదేశం పార్టీ వారు నిర్మాణం చేస్తున్న భవనాన్ని కూల్చివేయడం దారుణమని అన్నారు.

వై.సి.పి.వారు కడుతున్న భవనం ఎందుకు పడగొట్టలేదని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. రెండు భవనాలకు ఎటువంటి అనుమతులు లేవని పంచాయతీ కార్యదర్శి చెప్పినప్పటికీ అధికారులు కేవలం తెలుగుదేశం పార్టీ భవనాన్నే కూల్చివేయడం చూస్తుంటే అధికారులు వై.సి.పి.ప్రభుత్వ కార్యకర్తలుగా పనిచేస్తున్నారని, ఆ పార్టీ నాయకులు చెప్పినట్లే తు చ తప్పకుండా పాటిస్తున్నారనిపిస్తుందని గంటా నూకరాజు తెలియజేసారు. ఇది శుభపరిణామం కాదని చెప్పారు.

ఇలాంటి పరిణామాలను తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని గంటా నూకరాజు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మారోజు సంజీవకుమార్, దాసరి వెంకటేష్, కంచెర్ల కామేష్, వాసుపల్లి వంశీ, రాజగిరి రమణ, శివ తదితరులు పాల్గొన్నారు.

# అనీల్ నీరుకొండ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



భీమునిపట్నం: స్థానిక గంటస్థంభం వద్ద అనిల్ నీరుకొండ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్లు అన్ని రకముల చికిత్సలకి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి 320 మందికిపైగా ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.40 మందికి శస్త్ర చికిత్స నిమిత్తం తదుపరి వైద్యం కోసం హాస్పిటల్‌లో సేవలందించడం జరుగుతుంది. డాక్టర్లు అశ్విన్, కృష్ణతేజలు తెలిపారు. ఆధ్వ ర్యంలో సహాయ సహకారాలు తో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైఎస్సార్ సీపీ. జిల్లా అధికార ప్రతినిధి శిల్లా కరుణాకర్ రెడ్డి, వై.ఎస్.ఆర్.సి.పి.పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు, బి.సి.సెల్ అధ్యక్షులు వాసుపల్లి కొండబాబు,మాజీ కౌన్సిలర్లు కదిరి ఎల్లాజీ,పాసి స్వర్ణలత, ,శిల్లా వంశీరెడ్డి, మరియు హాస్పిటల్ సిబ్బంది కె.వి.వి.ఉదయ్, జి. త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

**కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఆధ్వర్యంలో..**

కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి జయంతి సందర్భంగా ఈ రోజు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. స్థానిక డచ్ రోడ్డులో ఉదయం 9నుంచి మధ్యాహ్నం2వరకు నిర్వహించనున్న ఈ వైద్య శిబిరంలో మోకాళ్ళ నొప్పులకు, కీళ్ళ నొప్పి,వెన్ను నొప్పి,మెడనొప్పి,తలనొప్పి, సయాటికా,కాళ్ళ పిక్కలనొప్పి,తీవ్ర మైన అవయవ నొప్పులకు కర్ణాటక రాష్ట్రం, మైసూరు నుండిప్రముఖ వైద్యులు నిర్మల్ కొఠారి ఆధ్వర్యంలో వైద్య బ ృందం మోడరన్ గోసా ధెరఫీ,ప్రక ృతి చర్మ మసాజ్ ద్వారా మందులు, సర్జరీ లేకుండా వైద్యం చేయనున్నట్లు తెలిపారు.

# పలు అభివృద్ధి పనులకు మంత్రి ముత్తంశెట్టి శంకుస్థాపన



విశాఖపట్నం : జీవీఎంసీ జోన్ పరిధిలోగల 7, 8, 9, 10, 16, 17, 18 వార్డుల్లో జీవీఎంసీ అభివృద్ధి 7.79 లక్షలు నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ మాట్లాడితే మత్స్యకార సోదరులు అంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అమితమైన ప్రేమ అని అన్నారు. ఏదైతే మత్స్యకారులకు వేట విరామ సమయంలో పది వేల రూపాయలు ఇచ్చిన ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. అదేవిధంగా మత్స్యకార ప్రాంతాలను ఎప్పుడూ కూడా అభివృద్ధి పదంలో నడుపుతామని ఎవరు కూడా అధైర్యపడొద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ ఏదైతే మత్స్యకార ప్రాంతంలో పింఛన్లు రద్దు అయ్యే వాటిని వెంటనే పునరుద్ధ ఇస్తామని, వచ్చే నెల రెండు నెలలు పెన్షన్ కలిపి అందిస్తామని ఎవరూ కూడా ప్రతీ మత్స్యకార కుటుంబంలో విద్యావంతులుగా అవ్వాలని, అమ్మఒడి ద్వారా ప్రతి పేదవాడికి 15 వేల రూపాయలు ఇచ్చినటువంటి మొట్టమొదటి ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని గుర్తించుకోవాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నడింపల్లి కృష్ణం రాజు. పేర్ల విజయ్ చంద్ర .మొల్లి అప్పారావు. 7, 8, 9, 10, 16, 17, 18, 19 వార్డు అధ్యక్షులు వాసుపల్లి ఎల్లాజీ రమణ మూర్తి , అప్పరి గిరిబాబు, గుడ్ల గణేష్ రెడ్డి, పీతల గోవింద్ , నీలా రెడ్డి రవికుమార్ . త్రినాథ్. రామ్మోహన్ , సత్యనారాయణ, పతివాడ కనకరాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరడదాసు గురునాథ్, పరదేశి శ్రీను, ముvvల సురేష్, మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెన్షన్లు రద్దుపై 'దేశం' నిరసన గళం



సబ్బవరం : ప్రభుత్వం తొలగించిన పింఛన్లుకు మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర టెంట్ ఏర్పాటు చేసుకొని టిడిపి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పెన్షనర్లకు రద్దుకు నిరసనగా టిడిపి కార్యకర్తలు దొంగ ప్రభుత్వం దోపిడి రాజ్యం నశించాలని నినాదాలు చేశారు . అనంతరం మాజీ పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి , మాజీ పరవాడ ఎమ్మెల్యే గండి బాబ్జి ఆధ్వర్యంలో వందలాదిమంది పెన్షన్ల బాధితులతో సోమవారం ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఎంపీడీవో రమేష్ నాయుడు కి వ్రాత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు , ఈ సందర్భంగా బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ తొలగించిన పింఛన్లను సకాలంలో పునః పరిశీలన చేసి త్వరితగతిన న్యాయం చేయాలని కోరారు . సబ్బవరం మండలం పరిధిలో సుమారు 334 మంది కి పెన్షన్స్ కోల్పోయారన్నారు ప్రభుత్వం వైఫల్యం నిర్లక్ష్యం కారణమని మండిపడ్డారు పేదల పొట్ట కొట్ట వద్దని ప్రభుత్వాన్ని కోరారు వాలం ట్రీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు నుంచి అనేక పథకాలను రద్దు చేస్తూ వయోవ ృద్ధుల పెన్షన్ల రద్దు చేయడం అన్యాయమని డిమాండ్ చేశారు వయోవ ృద్ధులు పెన్షన్లు రద్దు చేయడం అన్యాయమని ఇది దౌర్భాగ్య ప్రభుత్వాన్ని అన్నారు నిజంగా అర్హులైన పేద వారి పెన్షన్లు రద్దు చేయడం ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు వైసిపి ప్రభుత్వానికి ఉన్న కని కొట్టు ఏ ప్రభుత్వానికి లేదని ఆరోపించారు .ఈ కార్యక్రమంలో పెందుర్తి టిడిపి పార్టీ ఇన్చార్జ్ బండారు అప్పలనాయుడు, గండి రవి, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, మాజీ ఎంపీపీ గండి దేముడుబాబు బర్నికాన సాయినాధరావు ( బాబురావు) , కోటాన అప్పారావు, గండి ముత్యాలనాయుడు, తమరాన బంగారునాయుడు, గవర అప్పారావు, దొడ్డి ప్రకాష్, రేసిపూడి రమణ, బుచ్చిరాజు, బోండా సత్యారావు , కె గడ్డప్పా, కోరాడ శ్రీనివాసరావు ,బార్ల రమణ, గండి దేముడుబాబు, అక్కిరెడ్డి దుర్గనాయుడు , మడ్డు సూర్యనారాయణ, పల్లా తాతారావు, కోన సోమేశ్వరరావు, రొంగలి శ్రీనివాసరావు, పడాల శ్రీనివాసరావు, పోతల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

# కెజిహెచ్‌లో రోగులకు సకాలంలో వైద్యమందించాలి

**జిల్లా కలెక్టర్‌కు సిపిఎం వినతి**



విశాఖ సిటీ: కెజిహెచ్ ఉత్తరాంధ్ర జిల్లా ప్రజల ఆరోగ్యప్రదాయిని. ఉత్తరాంధ్ర నుండి కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి అనేక మంది పేదవాళ్ళు వైద్యం నిమిత్తం కెజిహెచ్‌ను ఆశ్రయిస్తున్నారు. ఆసుపత్రికి రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్యులు, సహాయక వైద్య సిబ్బంది లేరు. ఫలితంగా సామాన్య పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కెజిహెచ్ వద్ద జగదాంబ జోన్ కమిటీ ధర్నా నిర్వహించింది. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సోమవారం ధర్నానుద్దేశించి జగదాంబ జోన్ కార్యదర్శి ఎం. సుబ్బారావు ప్రసంగిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యానికి తగిన చికిత్స సరిఅయిన సమయానికి అందక రోగులు నానా అగచాట్లు పడాల్సి వస్తోందని పేర్కొన్నారు.

ప్రాణాంతకమైన రోగాలు నిర్ధారించడానికి సరైన వైద్య నిపుణులు, రోగాలు నిర్ధారించే వైద్య పరికరాలు, అవసరానికి తగ్గట్లు మందులు కూడా లేవు. చికిత్సకుతగ్గట్లు పేదవారు వైద్యం చేయించుకొనలేక ముత్యవాత పడుతున్నారు. కావున తమరు కెజిహెచ్‌లో రోజు రోజుకి పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్యులు మరియు సిబ్బందిని, వైద్య పరికరాలు మరియు మందులు అందుబాటులో వుండేటట్లుగా తగు చర్య తీసుకోవాలిని విజ్ఞప్తి చేస్తున్నట్లు వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

వినతిపత్రం సమర్పించిన వారిలో సిపిఎం జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు, జోన్ కమిటీ సభ్యులు వై.రాజు, కె.వి.పి.చంద్రమౌళి, కె.చంద్రశేఖర్, డి.అప్పలరాజు, కె.నర్సింగరావు, టి.నూకరాజు, ఎం.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సామెతల పుట్ట

జానపదుల జీవితం నిండా పేదరికమే పరుచుకొని ఉంటుంది. అలాగని వాళ్లు ఎప్పుడూ తాము పేదలమని, పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయని బాధపడరు. జీవితం ఎట్లా పలకరిస్తే అట్లానే దాన్ని అనుభవించి ఉన్నంతలో జీవితాన్ని ఆనందమయం చేసుకుంటారు. ఆ జీవితానుభవం నుంచే అనేక సామెతల్ని ఆయా సందర్భాలకు అనుగుణంగా సృష్టించుకొని వ్యవహారాన్ని మరింత సునాయాసపరుచుకుంటారు. ఇలా కొనసాగుతున్న జీవితం నుంచి అనేక సామెతలు పుడతాయి. సామెతలు ప్రసంగానికి దీపాల్లాంటివి. సామెతలను సందర్భోచితంగా వాడితే అవి సంభాషణను కాంతివంతం చేస్తాయి. అల్పాక్షరాలలో అనల్పార్థ రచన అనే వాక్యానికి అక్షర నిదర్శ నం సామెతలు. సామెతల అధ్యయనాన్ని పరెమియాలజీ అంటారు. సామెతల సేకరణను పరెమియోగ్రఫీ అంటారు. జానపద విజ్ఞానంలోని అన్ని అంశాలలాగే సామెతలు కూడా సాంప్రదాయకమైనవి. వాటి ప్రత్యేకత వివేకవంతమైనవి కావడం, సంక్షిప్తంగా ఉండటం.(డాక్టర్ సుందరం, ఆర్వీయస్ ఆంధ్రుల జానపద విజ్ఞానం పుట.172) సామెత అనే మాట సామ్యత నుంచి వచ్చిందని పరిశోధకులు చెప్తారు. అందుకే చాలా సామెతల్లో ఒక వస్తువును మరో వస్తువుతో పోల్చి చెప్పడం కనిపిస్తుం ది. సామెతలు సాధారణంగా ఒక వాక్యంలోనే ఉంటాయి. తక్కు వ సందర్భాల్లో మాత్రమే రెండు లేదా మూడు వాక్యాలకు విస్తరిస్తాయి. సామెతలు సరళమైన భాషలో, ప్రజాబాహుళ్యంలో ఎక్కువ ప్రచారంలో ఉంటాయి. సామెతలను ఛందో దృష్టితో చూస్తే అనేక పద్య లక్షణాలు కూడా కనిపిస్తాయని వ్యాకరణకారులు, ఛందోవేత్తలు గుర్తించిందే. పదునైన భావాల్ని పదునైన మాటల్లో చెప్పడం సామెత లక్షణం. చెప్పే విషయాన్ని సాధ్యమైనంత సూటిగా చెప్తాయవి. మానవుని దీర్ఘానుభవం ఆధారంగా రూపుదాల్చిన సంక్షిప్త వాక్యాలు కావడం చేత సామెతలకు ఈ తీక్షణత లభ్యమైందని చెప్పవచ్చు.(పై పుస్తకమే). అంతేగాక సామెతలు తరతరాలు తరచి చూసిన జీవితాలు, వడబోసిన అనుభవాలు రాబోయే తరాలకు పరంపరగా అందించే వారస త్వ మౌఖిక విజ్ఞానం సామెతలు. మనుషులెన్ని తీర్లో, భావనలెన్ని తీర్లో సామెతలన్ని తీర్లు. సన్నివేశానికి, సందర్భానికి తగినట్లు అర్థవంతంగా ఒదిగే గొప్ప సామెతలెన్నో (సిధారెడ్డి నంది ని, తెలంగాణ సామెతలు గ్రంథానికి రాసిన ముందు మాట). సామెతలు ఎప్పుడు పుట్టాయంటే.. మానవుల అనుభవ సారాన్ని ప్రతి సామెత గర్భీకరించుకుంటుందని చెప్పవచ్చు. సామెతలు ఏ ప్రాంతంలో పుట్టాయి? ఏ కాలంలో పుట్టాయో అందులో ఉన్న ఒక పదాన్ని ఆధారంగా చేసుకొని అంచనా వేయవచ్చు. వేదకాలం నుంచి ఈనాటి ఆధునిక గ్రంథాల దాకా సామె తలు అనేక గ్రంథాల్లో నిక్షిప్తం చేయబడి ఉన్నాయి.

సామెతల్ని కూడా స్థూలంగా రెండువిధాలుగా విభజిస్తారు. 1. అకారాదిగా 2. వస్తుపరంగా. వస్తువును బట్టి సామెతలను అధ్యయనం చేయడమే సమంజసమైందని చాలామంది పరిశోధకులు చెప్పారు. తల్లిని బట్టి బిడ్డ.. నూలును బట్టి బట్ట... తడి గుడ్డతో గొంతు కోసినట్లు.. తనదాకా వస్తే కాని తెలియదు.. తమ్ముడు తనవాడైనా ధర్మం సరిగా చెప్పాలి.. తవ్వికొద్దీ పెంకాసులెల్లినట్టు.. జానపదుల జీవితం నిండా పేదరికమే పరుచుకొని ఉంటుం ది. అలాగని వాళ్లు ఎప్పుడూ తాము పేదలమని, పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయని బాధ పడరు. జీవితం ఎట్లా పలకరిస్తే అట్లానే దాన్ని అనుభవించి ఉన్నంతలో జీవితాన్ని ఆనందమ యం చేసుకుంటారు. ఆ జీవితానుభవం నుంచే అనేక సామెత ల్ని ఆయా సందర్భాలకు అనుగుణంగా సృష్టించుకొని వ్యవహారాన్ని మరింత సునాయాస పరుచుకుంటారు. ఇలా కొనసాగుతున్న జీవితం నుంచి అనేక సామెతలు పుడతాయి. అగ్గువ అమ్మనియ్యది ఫిరం కొననియ్యది.. ఉంటే అమీర్‌సాబ్ లేకుంటే ఫకీర్‌సాబ్.. ఉంటే ఉగాది లేకుంటే శివరాత్రి.. ఉన్ననాడు ఉట్ల పండుగ లేని నాడు లొట్ల పండుగ.. పల్లీయులు తమకు ఏ ఆపద వచ్చినా, ఏ నష్టం వచ్చినా దాన్ని తమ అదృష్టమే ఇలా ఉందని భావిస్తారు. ఈ జీవితం ఇంతేనని సరిపుచ్చుకొని లేని దానికోసం పాకులాడరు.దక్కేది దక్కక మాన దు. దక్కనిది తమ దరికే రాదనే ఒక నిర్లిప్తతత ఉంటుంది. ఆ మానసిక సంచలనం నుంచి అనేక సామెతలు పుడతాయి. అవి సంభాషణను ఇంకొంత పదునుదేరేలా నడిపిస్తాయి. అచ్చిరాని కాలానికి అడుక్కతినబోతే చేతిలున్న చిప్పపోయిందట.. అధమునికి ఆలయ్యేకంటే బలవంతునికి బానిసయింది మేలు.. ఉప్పోడు చెడె, పప్పోడు చెడె, తమలపాకోడు తమాం చెడె.. ఊహలు ఊళ్లేలుతుంటే కర్మ కట్టెలు మోసిందట.. జానపదులు సాధారణంగా దానశీలురు. ఆత్మగల్ల మనుష లు. సాటి మనిషికి సాయం చేసే మనస్తత్వం గలవారు అయితే అందరు అలాగే ఉండరు కదా! కొందరు పిసినారితనాన్ని ప్రదర్శించి ఏమో సంపాదించాలని తాపత్రయపడుతుంటారు. అటువంటి వారికి పల్లీయులు తమదైన శైలిలో చురకలు అంటిస్తుంటారు.

# పౌరసత్వ సవరణ చట్టం పై గీతంలో సదస్సు

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్, ఐ-ఫోకస్ సంస్థ సంయుక్తంగా సోమవారం గీతం విశ్వవిద్యాలయంలో పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ) -దేశ భద్రత అనే అంశం పై సదస్సు నిర్వహించాయి. కార్యక్రమానికి ఇండియన్ ఎకానామిక్ ట్రేడ్ ఆర్గనైజేషన్ మాజీ అధ్యక్షుడు అసిఫ్ ఇక్బాల్, విశ్రాంత డిప్యూటి ఆర్మి ఛీఫ్ లెఫ్టనెంట్ జనరల్ ఎన్.ఎస్.మాలిక్ హజరై ప్రసంగించారు. గీతం అధ్యక్షులు ఎమ్.శ్రీభరత్ అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందు గా అసిఫ్ ఇక్బాల్ మాట్లాడుతూ భారత దేశం గతంలో కంటే ఆర్థికంగా ఎంతో బలమైన స్థితిలో ఉందని, ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదుగుతోందని తెలిపారు. దేశాలు మధ్య మెరుగైన సంబంధాలకు ఆర్థిక, వ్యాపార ఒప్పందాలు దోహద పడతాయన్నారు. ఒకరి అంతర్గత వ్యవహారంలో మరొకరు జోక్యం చేసుకోనంత వరకు ఈ సత్సంసంబంధాలు కొనసాగతాయన్నారు. విశ్రాంత డిప్యూటి ఆర్మి ఛీఫ్ లెఫ్టనెంట్ జనరల్ ఎన్.ఎస్.మాలిక్ మాట్లాడుతూ దేశ ప్రజలు సమైఖ్యతతో ఉంటే ఆదేశం ఎప్పటికి సరక్షతంగా ఉంటుందన్నారు. పౌరసత్వ సవరణ సట్టం దేశ ప్రజల గౌరవాన్ని పెంచేదిగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రశ్నలకు వారు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, విజయ నిర్మాణ్ కంపెనీ అధినేత డాక్టర్ విజయకుమార్ స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ డైరక్టర్ బి.నళిని తదితరులు పాల్గొన్నారు.

# విధులపట్ల అవగాహన పెంచుకోవాలి



విశాఖపట్నం : సచివాలయ వ్యవస్థ ఏర్పాటు పరిపాలన వికేంద్రీకరణ లో కీలకమైన ముందడుగు అని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్. శివశంకర్ తెలిపారు. సోమవారం ఆయన నగరంలో దండుబజార్‌లో గల 20వ వార్డు సచివాలయాన్ని తనిఖీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన సచివాలయ ఉద్యోగులు విధులు పట్ల అవగాహన పెంపొందించుకొని సంబందిత సాంకేతిక అంశాలపై పట్టు సాధించాలని తెలిపారు. ప్రజలు బియ్యం కార్డులకై ఇచ్చిన దరఖాస్తును ఆన్ లైన్ లో ప్రొసెస్ చేయడం పై ఉద్యోగుల పని తీరును సమీక్షించారు. మార్చి 10 నుండి కార్డులు జారీ చేయవలసిఉంది కాబట్టి సత్వరమే పనిని పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ. పి. డి. నాగమణి, తహసిల్దారు అప్పలరాజు, జోనల్ కమిషనర్ జోన్ 3 వెంకటేశ్వరరావు, నోడల్ అధికారి సోమన్నా రాయణ తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,116/- విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి తూ.గో.జిల్లా కోరుకొండ గ్రామానికి చెందిన టి.వి.వి.సత్యనారాయణ రూ.1,00,116/- విరాళమును దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో ఫాల్గుణ శుద్ధ ఏకాదశి నాడు అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను పిఆర్వో కొండలరావు అభినందించారు.

# శెట్టిబలిజ సంఘ కులస్థులు అందరూ ఏకతాటిపై నడవాలి

## - పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు



అన్నవరం.....తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక పంపాసత్రం వెనుక ఉన్న శివాలయంలో అన్నవరం శెట్టి బలిజ సంఘ సభ్యులు కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి అన్నవరం గ్రామంలో ఉన్న శెట్టిబలిజ కులస్థులు అందరూ హాజరైనారు. అయితే గతంలో అన్నవరం గ్రామంలో రెండు సంఘాలుగా ఉన్న శెట్టిబలిజ కులస్థులు ఇప్పటినుండి ఒక్కటే సంఘం గా ఏర్పడి ఈ సమావేశానికి సుమారుగా 300 వందల మంది శెట్టి బలిజ కులస్థులు మరియు సంఘ పెద్దలు హాజరైనారు.ఈ సమావేశానికి శెట్టిబలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దింశెట్టి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నవరం లో శెట్టి బలిజ సంఘాన్ని బలోపేతం చేయాలని,అలాగే సంఘ అభివృద్ధికి కార్యాచరణ రూపొందించాలని,శెట్టిబలిజ సంఘం యువత చేతులమీదుగా నడిపించాలని,పెద్దలందరు వెనకనుండి యువతకు దిశ, నిర్దేశలు ఇవ్వాలని,అన్నారు.ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం గ్రామ పెద్దలు అనుసురి.వెంకట్రావు, అనుసురి. సత్యనారాయణ, బాడిత.నర్సింగరావు,లవేటి. సత్యనారాయణ,గండిమేని. చెల్లారావు,గండిమేని. ఆదినారాయణ,తూటా.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 14న అవంతిలో జాబ్ డ్రైవ్

భీమునిపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లాలోని ఇంటర్ మరియు ఏదైనా డిగ్రీ పూర్తిచేసుకుని ఇంగ్లీష్ మరియు హిందీ భాషల్లో ప్రావీణ్యం కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు విశాఖపట్నం లోని టాలెంట్ ఏరా ఇన్ఫో సొల్యూషన్స్ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించడం కోసం ఈనెల 14వ తేదీ ఉదయం 9:00 నుండి ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి టీవీ సాయి శ్రీనివాస్ తెలియజేశారు ఆసక్తి గల యువతీయువకులు డబ్ల్యూ డబ్ల్యూ డాట్ ఏ పి ఎస్ ఎస్ డి సి డాట్ ఇన్ వెబ్ సైట్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేదా ఏ పి ఎస్ ఎస్ డి సి మొబైల్ యాప్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని పీజా బ్రేక్ అర్హులైన యువతీ యువకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ విద్య అర్హత ధ్రువ పత్రాలు జిరాక్స్ మరియు పరిచయం తప్పనిసరిగా తీసుకొని రావాలని మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 7989826953, 6301574739, మరియు టోల్ ఫ్రీ నెంబర్18004252422 ను సంప్రదించాలని తెలిపారు.

# నిమ్మగొందిరేవులో అక్రమంగా ఇసుక రవాణా

## పరిశీలించిన అధికారులు



కాట్రేనికోన : కాట్రేనికోన మండలం లో నడవపల్లి గ్రామ పరిధి నిమ్మగొంది గోదావరి తీరాన రేవు వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. నిమ్మగొందిరేవులో రాత్రి సమయంలో అడ్డూ అదుపు లేకుండా ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోందని సమాచారం. పేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు గుప్పెడు ఇసుక దొరకని పరిస్థితిలో నిమ్మగొందిరేవులో ఇసుక అక్రమ రవాణా కొనసాగించి లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ప్రభుత్వం ఇసుకపట్ల ఎంత కఠినంగా వ్యవహరించాలని ప్రయత్నం చేస్తున్నా విఫలం అవుతుంది. ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. సోమవారం నిమ్మగొందిరేవులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక దర్శనమిచ్చింది.

# నేడు దేవరాపల్లిలో విద్యుత్‌కు అంతరాయం

దేవరాపల్లి : దేవరాపల్లి మండల కేంద్రంలోని మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని దేవరాపల్లి ట్రాన్స్ కో ఏఈ కర్రీ శంకర్రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రం దేవరాపల్లిలో విద్యుత్ తీగలకు భారీ చెట్లు కొమ్మలు, విద్యుత్ తీగల సాంకేతిక పరమైన పనులను పునరుద్ధరించేందుకు, మండల కేంద్రం ప్రజలు ఉదయం తొమ్మిది గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ అంతరాయానికి మండల కేంద్రం ప్రజలు సహకరించాలని కోరారు.

# గరిసింగిలో భారి నల్లత్రాచు హతం



దేవరాపల్లి : మండలంలోని గరిసంగి గ్రామంలో ఆదివారం రాత్రి భారీ నల్లత్రాచును గ్రామస్తులు హతమార్చారు. స్థానిక ఎస్సీ కాలనీలోని మాజీ సర్పంచ్ మల్లవరపు లక్ష్మి ఇంటిలోకి భారీ నల్లత్రాచు వెళ్లడం గమనించిన కుటుంబ సభ్యులు భయాందోళనలతో కేకలు వేయగా గ్రామస్తులంతా ఒక్కసారిగా అక్కడకు మూకుమ్మడిగా చేరుకొని నల్లత్రాచు చూచి ఒక్కసారిగా భయాందోళనకు గురై ప్రాణ రక్షణ కోసం గ్రామస్తులు సుమారు 15 అడుగులా నల్లత్రాచును హతమార్చారు.

# నేడు శంబువానిపాలెంలో పరదేశిమాంబ తీర్థం



దేవరాపల్లి : మండలంలోని రైవాడ పంచాయితీ శివారు శంభువానిపాలెంలో మంగళవారం గ్రామ దేవత పరిదేశిమాంబ తీర్థం జరుగుతుందని ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం గ్రామాల్లో భారీ ఊరేగింపు జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రి గ్రామంలో డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.

# అల్లూరి విగ్రహం ఏర్పాటుకు ఆర్డీవోకు ఆహ్వానం



నర్సీపట్నం : గొలుగొండ మండలం కేడిపేట బస్టాండ్ వద్ద విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు నిలువెత్తు విగ్రహం ఏర్పాటుకు సంబంధించి అల్లూరి సీతారామరాజు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు సోమవారం నర్సీపట్నం ఆర్డీవో కె.లక్ష్మి శివ జ్యోతిని కలిసి విగ్రహ ఏర్పాటుకు కావాలని ఆహ్వానించారు. అనంతరం అల్లూరి విగ్రహం ఏర్పాటు విషయాలను చర్చించారు.

# 33 లక్షల విలువ గల గంజాయి పట్టివేత

## రెండు వాహనాలు స్వాధీనం



అనకాపల్లి : 33 లక్షల విలువ గల గంజాయినీ తరలింపు కేసులో ఇద్దరిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్టు పట్టణ సిఐ భాస్కరరావు తెలిపారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో గంజాయి తరలిస్తున్న వింగర్, స్విఫ్ట్ డిజైర్ వాహనాలతో పాటు వాటి యాజమాన్యులైన ఇద్దరిని మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ గత నెల 31వ తేదీన సాయంత్రం పట్టణంలో వింగర్ వాహనం పలువురిని ఢీ కొడుతూ పోలీసుల వాహనాన్ని కూడా ఢీ కొట్టి హల్‌చల్ సృష్టించడంతో ఆ వాహనాన్ని పట్టుకునేందుకు తమ సిబ్బంది ఆ వాహనాన్ని వెంబడించడంతో తప్పించుకునే ఆస్కారం లేక డ్రైవర్ వింగర్ వాహనాన్ని గాంధీనగర్‌లో ఇమ్మాన్యుయేల్ పాఠశాల సమీపంలో విడిచి పరారయ్యాడు. వాహనం వద్దకు వెళ్లి తనిఖీలు నిర్వహించడంతో వాహనంలో 640 కిలోల గంజాయిని గుర్తించడం జరిగిందన్నారు. ఆ గంజాయిని వాహనాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన తమకు ఆ వాహనంతో పాటు స్విఫ్ట్ డిజైర్ కారు కూడా అదే రోజు వింగర్ వాహనంతో వచ్చిందని గుర్తించామని ఆ వాహనం బొజ్జన్న కొండ పరిసర ప్రాంతాల్లో నిందితులు వదిలి పరారైనట్లు తమ విచారణలో తేలిందన్నారు. అయితే పత్రికల్లో ఒక వాహనం మాత్రమే దొరిక నట్టు వార్తలు రావడంతో నిందితులు కారు విషయం పోలీసులకు తెలియదనే ఆలోచనలో సోమవారం కారును తీసుకుని పోయేందుకు అనకాపల్లి వచ్చినట్లు సమాచారం అందడంతో ఇద్దరి నిందితులను గుర్తించి స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు సిఐ భాస్కరరావు తెలిపారు. నిందితులు ఇద్దరిని విచారించగా వీరిద్దరూ చింతపల్లికి చెందిన బేతా నాగేశ్వరరావు, బేతా కాంతంలుగా గుర్తించామన్నారు. వీరిద్దరిని తీసుకుని వెళ్లి బొజ్జన్నకొండ వద్ద దాచి ఉన్న స్విఫ్ట్ డిజైర్ వాహనాన్ని స్వాధీనం చేసుకోగా అందులో 20 కేజీల గంజాయిని గుర్తించినట్లు తెలిపారు. ఈ కేసులో మొత్తం 660 కిలోల గంజాయిని పట్టుకున్నామని దాని విలువ 33 లక్షలుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ కేసులో మరో ముగ్గురు పరారీలో ఉన్నారని వారిని త్వరలో పట్టుకుంటామని తెలిపారు. అరెస్ట్ చేసిన ఇద్దరిని కోర్టుకు తరలిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రినాథుని అన్న ప్రసాదానికి 1 లక్ష విరాళం



సింహాచలం : సింహగిరికొండపై వేంచేసియున్న సింహగిర వాసునికి విశాఖ మాధవధార కళింగ ప్రాంతానికి చెందిన గురుగు బిల్లి శ్రీనివాసరావు అనేస్వామి భక్తుడు 1లక్ష 116 రూపాయలు విరాళం ను స్వామి అన్నప్రసాధం గాను సమర్పించారు ఈ చెక్ సోమవారం నాడు ఆయన కుటుంబ సభ్యులు సమేతంగా ఆలయ ఈ ఓ ఎం వేంకటేశ్వరరావుకు అందజేశారు. అనంతరం ఆలయ అది కారులు వారికి స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు

# అప్పన్నహుండీ లెక్కింపు 79లక్షల 16 వేల ఆదాయం



సింహాచలం శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారి హుండీ లెక్కింపు సోమవారం నాడు దేవస్థానం అధికారులు చేపట్టారు భక్తులు 19 రోజులుకు 79 లక్షల 16వేల 178 రూ లు నగదు రూపంలో చేకూరగా బంగారం 0.081. 200 గ్రాములు వెండి 6.600.000 కేజీ లు విదేశీ కరెన్సీ చేకూరాయి ఈ లెక్కింపు కార్యక్రమం దేవస్థాన ఈ ఓ ఎం వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవకులు తదితరులు లెక్కింపులో పాల్గొన్నారు

DISTANCE EDUCATION
A.U. డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో B.A, B.Com. అడ్మిషన్లు జరుగుచున్నవి మరియు డిగ్రీ రెగ్యులర్‌లో చదివి Discontinued లేదా Fail అయిన సబ్జెక్టులను నవంబర్‌లో పూర్తి చేసుకోవచ్చు.
అడ్మిషన్లు చివరి తేది : 24-02-20
90145 48285
78423 53237

CHANGE OF NAME
I, GUMMADI JANAKIBAI (Old name) W/o. KANDIPALLI VENKATARAMANA, R/O.D.No-8-57/4, Near Anjaneya swamy temple, Santhosh nagar, Vepagunta, Pendurthi, Visakhapatnam. Changing my name from GUMMADI JANAKIBAI (Old name) to KANDIPALLI JANAKI (NEW NAME), henceforth I am being called as KANDIPALLI JANAKI (NEW NAME) for all purposes.

LOSS OF PASSPORT
I, KILLI BHARATH S/o KILLI RAJU Residing at 39-4-12/5, SECTOR:4, MURALINAGAR, VISAKHAPATNAM, AP 530007 hereby declare that I lost my original Passport No. K6579648, Issued on 7" AUG, 2012 by Passport Office, Visakhapatnam, Valid upto: 6" AUG, 2022 while I was traveling by motor cycle from my house Muralinagar to Kancharapalem, Visakhapatnam for taking Photostat copies, I tried my level to trace, but in vain. If any one found, please contact
9985847862

### మండల స్థాయిలో కబడ్డీ, వాలీబాల్ పోటీలు

గొలుగొండ: గొలుగొండ మండలం కొత్తమల్లంపేటలో స్థానిక బ్లూ స్టార్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరగబోయే గ్రామ దేవత పండుగ సందర్భంగామండల స్థాయిలో కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని యూత్ సభ్యులు తెలిపారు. ఇందులో గెలుపొందిన మొదటి టీమ్‌కు రూ.10 వేలు, రెండవ టీమ్‌కు రూ.5 వేలు అందిస్తామన్నారు. ఈ నెల 12వ తేదీ నుంచి 21వ తేదీ వరకు పోటీలు జరుగుతాయన్నారు. కాబట్టి ఆసక్తి గల వారు 9603446734, 9000 234377 గల నెంబర్లకు ఫోన్ చేయాలని యూత్ సభ్యులు సూచించారు.

### రేషన్ కార్డుల తొలగింపు తగదు

గొలుగొండ : విద్యుత్ వినియోగం 300 యూనిట్లు దాటినా, నాలుగు చక్రాల వాహనం ఉన్నా రేషన్ కార్డులు రద్దు చేస్తామని ప్రభుత్వం మెలిక పెట్టడం తగదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ అధిక వినియోగానికి, రేషన్ కార్డు లకు పోలిక ఏంటని ప్రశ్నిం చారు. దీని వలన ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏంటని చెప్పాలని డిమాండ్ చేశారు.

### అర్హులందరికీ ఇళ్ల స్థలాలు అందాలి

మాకవరపాలెం : వచ్చే ఉగాది నాటికి పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్ రాణి అమ్మాజి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పేదలకు కేటా యించిన ఇళ్ల స్థలాల్లో ఇప్ప టికే చాలా చోట్ల లేఅవుట్లు వేయడంతో పాటు రోడ్లు, ఇతర సదుపాయాలు కల్పిస్తు న్నట్లు తెలిపారు. ఈ నెల 15 నాటికి ప్రక్రియ పూర్తి చేస్తున్నామన్నారు.

### చెట్ల తొలగింపునకు వినతి

నాతవరం : తాండవ హై స్కూల్ ప్రాంగణంలో ప్రమాద కరంగా ఉన్న చెట్లను తొలగిం చాలని కోరుతూ విద్యార్థులు జిల్లా విద్యాశాఖాధికారికి వినతి పత్రం పంపించారు. మండ లంలో తాండవ హైస్కూల్ ప్రాంగణంలోకొమ్మలు ఎండిపోయి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. వీటి వల్ల విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంది. ఈ విషయం గుర్తించిన విద్యార్థులు తల్లి దండ్రులు సమస్యను హెచ్‌ఎం కామేశ్వరరావు దృష్టికి తీసుకు వెళ్లారు.

# రక్తహీనతకు నులిపురుగులే ప్రధాన కారణం

### వేములపూడి వైద్యాధికారి సుజాత


మాట్లాడుతున్న వైద్యాధికారి సుజాత

నర్సీపట్నం : రక్తహీనతకు నులిపురుగులే ప్రధాన కారణమని వేములపూడి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సుజాత తెలిపారు. సోమవారం నర్సీపట్నం బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు నులిపురుగుల నివారణ మందు అయినా అల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలుషిత ఆహారం, అపరిశుభ్రత ప్రభావం వల్ల పిల్లల్లో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఆటలాడేటప్పుడు పిల్లల చేతులు మట్టిలో పెడుతుంటారని, చేతులను శుభ్రం చేసుకోకుండా ఆహారం తిన్నప్పుడు నులిపురుగులు వ్యాప్తి చెందే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. దీంతో ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. భోజనానికి ముందు, కాలకృత్యాలు తీర్చుకున్న తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రతీ ఏటా ఫిబ్రవరి 10న ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రెండేళ్ల లోపు చిన్నారులకు సగం మాత్ర, ఆపైబడిన వారికి పూర్తి మాత్ర డోసు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఓటరు లిస్ట్ రీ సర్వే చేయండి

### ఆర్డీవోని కలిసిన రాజకీయ పార్టీల అఖిలపక్షం



పెద్దాపురం : ఓటరు లిస్ట్ లో అవకతవకలపై సమగ్ర విచారణ, రీ సర్వే చేయాలని రాజకీయపార్టీల అఖిలపక్షం డిమాండ్ చేసింది. సోమవారం రెవిన్యూ డివిజనల్ అధికారికి (ఆర్.డి.వో)కి వినతి పత్రం అందజేశారు. అధికారులు విడుదల చేసిన ఓటరు లిస్ట్ లో అనేక అవకతవకలు ఉన్నాయని దీనితో చాలా మంది ఎవరో తెలియని వారు ఓట్లునమ్మెదు చేసేసారని తెలిపారు. డోర్ నెంబర్ లేనివి, ఏదో కంపెనీ పేరుతో, పట్టణ ప్రాంతానికి సంబంధం లేని వారితో ఓటరు లిస్ట్ విడుదల చేసారని ఆర్.డి.వో కి తెలియజేసారు. వార్డుల పునర్విభజనలో కేటాయించిన ప్రాంతాలు కాకుండా బయట ప్రాంతాలను కూడా వార్డులో ఓటర్లను చూపించారని అన్నారు. దీనితో వార్డుల్లో ఎవరు ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. ఓటర్ లిస్ట్ ల రీ సర్వే ప్రక్రియను చేయాలని రాజకీయ పార్టీల అఖిలపక్ష కమిటీ ఆర్.డి.వో కు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ను వైసిపి నాయకులు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల సుబ్రమణ్యేస్వరరావు, ముప్పన వీర్రాజు, సిపిఎం మండల కార్యదర్శి నీల పాల సూరిబాబు, కూనిరెడ్డి అప్పన్న, డి. క్రాంతి కుమార్, తెలుగుదేశం నాయకులు చింతా శ్రీనివాస్, వైసిపి నాయకులు వాసంశెట్టి గంగ, విడదాసరి రాజా, రాంబాబు, కింతాడ సూరి బాబు, డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఆర్.డి.వో కి వినతిపత్రం లో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ రాజా సూరిబాబు రాజు సంతకం చేశారు.

# నిలిపిన పింఛన్లు పునరుద్ధరించాలి

### టీడీపీ 41వ వార్డు అధ్యక్షుడు పెంటకోట త్రినాధరావు



కంచరపాలెం : లబ్ధిదారులకు నిలిపిన పింఛన్లు పునరుద్ధరించాలని కోరుతూ జీవీఎంసీ 41 వ వార్డు పరిధి సిద్ధార్థ నగర్ వార్డు సచివాలయం కార్యలయం వద్ద టీడీపి వార్డు అద్యక్షుడు పెంట కోట త్రినాద్ రావు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ మేరకు వార్డులో 160 మంది లబ్దిదారులకు వివిద రకాల పింఛన్లు తొలగించారని ఆరోపించారు. సచివాలయం అధికారులకు సమగ్ర విచారణ చేపట్టి తిరిగి పింఛన్లు పునరుద్ధరించాలని కోరారు.

కార్యక్రమంలో బాగంగా వార్డు సచివాలయం సర్యదర్శికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలా టిడిపి నాయకులు అజయ్, కార్తీక్ కుట్ట, సుధ, నాగల అప్పలరాజు, పీల రమణ, జి.శ్రీను, మాధవరావు, మరియు పింఛను బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వికేంద్రీకరణలతోనే వనరులు సద్వినియోగం

### వికేంద్రీకరణ ద్వారా సద్వినియోగం చేసుకోవచ్చని ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ కె.సి.రెడ్డి




విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్లో అన్ని ప్రాంతాలలో ఉన్న సహజ వనరులు, మానవ వనరులను వికేంద్రీకరణ ద్వారా సద్వినియోగం చేసుకోవచ్చని ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ కె.సి.రెడ్డి పేర్కొన్నారు. వికేంద్రీకరణ సమాజ ప్రగతి అనే అంశంపై జరిగిన సదస్సుకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణ్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి ప్రొఫెసర్ కెసి రెడ్డి గారు ప్రసంగిస్తూ సమాజ అభివృద్ధిలో ఉన్న అసమానతలను నివారించడానికి ప్రభుత్వాలు పూనుకోవలన్నారు. సరళీకరణ నేపథ్యంలో ప్రభుత్వ పెట్టుబడులు వెనుకబడిన ప్రాంతం లో పెడితేనే ప్రాంతీయ వ్యత్యాసాలు తగ్గుతాయి అన్నారు. శివరామక ృష్ణ నివేదిక బహుళ పంటలు పండే ప్రాంతంలో రాజధాని నిర్మాణం వద్దని చెప్పినా , గత ప్రభుత్వం 53 వేల ఎకరాలు సేకరించి సారవంతమైన భూములు విధ్వంసానికి పాల్పడిందన్నారు. సదస్సులు, ఒప్పందాలు విదేశీ పర్యటన లతో పెట్టుబడులు రావని పరిశ్రమలు ఏర్పడటానికి కావాల్సిన వాతావరణాన్ని ప్రభుత్వాలు కల్పించాలన్నారు. విశాఖపట్నంలో అంతర్జాతీయ ప్రమాణాలతో మరొక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తే మానవ వనరులను మరింత అభివ ృద్ధి చేయవచ్చునని కార్యనిర్వహక రాజధానిగా విశాఖ పట్టణానికి తొడపడవచ్చునన్నారు. రాజకీయ అంశాలను పక్కన పెట్టి అన్ని రాజకీయ పార్టీలు వికేంద్రీకరణను సమర్పించాలని కోరారు. ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ చలం ప్రసంగిస్తూ ఉత్తరాంధ్ర అన్ని రంగాలలో వెనుకబడి ఉందని కార్యనిర్వహక రాజధానిగా విశాఖను ఎంపిక చేయడం ద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధికి తోడ్పడుతుంది అన్నారు. ఇచ్చాపురం, అరకు, కురుపాం లాంటి ప్రాంతాలలో తలసరి ఆదాయం 45 వేల రూపాయలు లోపు ఉందని వివరించారు. గత ప్రభుత్వ కాలంలో కబ్జాకు గురైన నలభై మూడు వేల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని అన్నారు. మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాల మోహన్ దాస్ ప్రసంగిస్తూ భారతదేశంలో 12 రాష్ట్రాలలో రాజధాని, హైకోర్టులు విడివిడిగా ఉన్నాయని కర్నూలులో జ్యుడీషియల్ రాజధాని ఏర్పాటు చేయడం సమంజసం అన్నారు. సభకు అధ్యక్షత వహించిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ రెడ్డి ప్రసంగిస్తూ గతంలో హైటెక్ సిటీ నిర్మాణం లో ప్రభుత్వ రహస్యాలను ముందుగా కొన్ని కుటుంబాలకు తెలిపి లబ్ధి పొందే నమూనాను అమరావతిలో పునరావృతం చేశారు అన్నా. ఇన్సైడర్ ట్రేడింగ్ జరిపి నాలుగు వేల ఎకరాలకు పైగా రాజధాని ప్రాంతంలో తక్కువ ధరకు పొంది ఆ భూములకు విలువ రావడం కోసం కేంద్రీక ృత పాలనకు గత ప్రభుత్వం ప్రయత్నించింది అన్నారు. అమరావతిలో 53 వేల ఎకరాలకు మౌలిక వసతులు కల్పించడానికి లక్ష పదివేల కోట్లు అవసరం అవుతాయని అన్నారు.

# స్పందన కార్యక్రమానికి 12 అర్జీలు

పెద్దాపురం : పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 12అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలిపారు.వీటిలో పింఛన్లు మంజూరు చేయమని రెండు,డి-ఫామ్ పట్టా ఇప్పించమని మూడు, భూ ఆక్రమణ తొలగించమని ఒకటి, కాపు నేస్తం వర్తింపజేయాలని ఒకటి,సిబ్బందిని మానసిక ఇబ్బంది పెడుతున్న వైద్యాధికారిణి పై చర్యలు తీసుకోవాలని ఒకటి, ఆన్లైన్లో భూ వివరాలు అప్డేట్ చేయించమని ఒకటి..

సాగుభూమికి విద్యుత్ కనెక్షన్ ఇప్పించ మని ఒకటి, తప్పుడు నివేదికను సమర్పించిన పంచాయతీ సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని ఒకటి, ఇళ్ల స్థలం ఇప్పించమని ఒకటి అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు.

## టీడీపీ పార్టీ చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు చేపడతాము : శెట్టి ఆనంద్


తెలుగుదేశం పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ మండల వైసీపి నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం

అనంతగిరి : మండల కేంద్రంలోని అనంతగిరి ఏపీ టూరిజంలో మండల వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు శెట్టి ఆనంద్, మాట్లాడుతూ మూడు రాజధానులు టీడీపీ పార్టీ చేస్తున్న వ్యతిరేక విధానాలపై తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు వారం రోజుల పాటుగా...

వివిధ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని అనంతగిరి మండల కేంద్రంలో వంటావార్పు కార్యక్రమం జరుగు తుందని తెలిపారు.

ఈ కార్యక్రమానికి వైఎస్ ఆర్‌సీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ శోభ విరబద్రరాజు, మాజీ జెడ్పిటిసి గంగన్నదొర, శెట్టి లక్ష్మణ్ నగేష్ రామనాయుడు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంతి హాలును ప్రారంభించిన ఎంపీ ఎమ్మెల్యే



అనకాపల్లి : ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీనూకాంబిక అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ ఎంపీ సత్యవతి తెలిపారు. ఆలయ ఆవరణలో 50 లక్షలతో నిర్మించి పొంగల్ షెడ్‌ను వారు ప్రారంభించారు. రాష్ట్రంలోని నూకాంబిక అమ్మవారికి విశిష్టమైన గుర్తింపు ఉందన్నారు.

ఈ ఏడాదిలో జరిగే కొత్తఅమావాస్య జాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా నూకాంబిక అమ్మ వారు దర్శించుకునేందుకు జిల్లా నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వస్తుంటారని వారికి దేవస్థాన కమిటీ అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. దేవస్థాన అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి అనకాపల్లి పట్టణ శాఖ అద్యక్షుడు మందపాటి జానకిరామరాజు, డాక్టర్ రామ్మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, యువజన విభాగ రాష్ట్ర కార్యదర్సి పలక రవి, పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్సి సూరిశెట్టి రమణ అప్పారావు, బొడ్డేడ శివ, వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ అద్యక్షుడు డాక్టర్ విష్నుమూర్తి, మండల పార్టీ అద్యక్షుడు గొర్లి సూరిబాబు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, మహిళా విభాగ పట్టణ అద్యక్షురాలు రత్న కుమారి, ఖోఖో అసోషియషన్ జిల్లా అధ్యక్షులు దాడి జయవీర్, గౌరీ పిఎసిఎస్ అధ్యక్షులు విల్లూరి శివ సూరి, పలకా రాము, ఈవో అన్నపూర్నమ్మ, ఉగ్గిన అప్పారావు, మాజీ కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు కుట్టుమిషన్లు పంపిణీ



అనకాపల్లి : అర్హులైన పేదలందరకూ ప్రభుత్వ పథకాలు అందించడమే ధ్యేయంగా ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ చేస్తున్న కృషి అభినందనీయమని, పట్టణ అద్యక్షుడు మందపాటి జానకిరామరాజు అన్నారు. సోమవారం పట్టణంలో ఆదరణ పదకంలో భాగంగా లబ్దిదారులకు పనిముట్లను పంపిణీ చేసారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీ పేదవాడికి లబ్ధి పొందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, ఆదరణ పథకంలో మంజూరైన లబ్దిదారులకు పనిముట్లను అందజేయడం జరుగుతుందన్నారు.

ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు గైపూరి రాజు, కోన ఉమ, బుద్ద పెంటారావు, కొణతాల రాజేష్, నడిశెట్టి మధు, డొంకా సత్తిబాబు, పలకా వాసు, పెద్దిరెడ్డి సూర్య, కోన గణేష్, లబ్దిదారులు తదిదతరులు పాల్గొన్నారు.

### అడవిరాజులబాబు నూతన గుడి ప్రారంభం



నర్సీపట్నం : నర్సీపట్నం మండలం గురందొరపాలెం గ్రామంలో సోమవారం శ్రీశ్రీశ్రీ అడవిరాజుల బాబు నూతన గుడిని ప్రారంభించారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఉదయం 11 గంటలకు అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగస్వామి, గెడ్డం వీర్రాజు, గబ్బాడ మాజీ సర్పంచ్ ఈర్లె రాజబాబు, రాజుమల్లు, గురం దొరపాలెం గ్రామ పెద్దలు భక్తులు, నిర్వా హకులు, గుడి నిర్మాణ దాత రాయి పెదబాబు పాల్గొన్నారు.

# దేవిపురంలో భక్తిశ్రద్ధలతో మాఘ పౌర్ణమి ప్రత్యేక పూజలు

## శ్రీ రాజరాజేశ్వరి, పరివార దేవతలకు సుగంధ జలాభిషేకం





సబ్బవరం : జిల్లాలో ప్రసిద్ధి గాంచిన పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతున్న సబ్బవరం మండలంలోని దేవిపురంలో ఆదివారం మహామాఘి,మాఘపౌర్ణమి సందర్భంగా శ్రీ సహస్రాక్ష రాజరాజేశ్వరి దేవికి, పరివార దేవతలకు ప్రత్యేక పూజలు జరిగాయి. రాజరాజేశ్వరి అమ్మవారిని వారి పరివార దేవతలను 1990 నుండి 1994 వ సంవత్సరం వరకు ప్రతిష్ఠించ గా, 1994 సంవత్సరం ఫిబ్రవరి నెలలో మాఘ పౌర్ణమి నాడు ప్రధమ కుంభాభిషేకం తో ప్రతిష్ఠించబడింది. అదేవిధంగా 2007 సంవత్సరంలోని, 2019 సంవత్సరం ఫిబ్రవరి నెల కి రెండు పుష్కరాలు నిండిన పిదప మాఘ పౌర్ణమి సందర్భంగ ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించారు. రెండు పుష్కరాల కాలం నిండిన సందర్భంగా జరిగిన వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమంలో దేశ విదేశాల నుండి సింగపూర్ నుండి జిమ్ తెహ్ ఉక్రెయిన్ నుండి ఏలెనా, కమల, వీరేందర్, ప్రాంతీయ పట్నాల నుండి అనేకమంది భక్తులు దేవిపురంకు విచ్చేసి మహామాఘి సందర్భంగా ఉదయం పాతకాలం గో మహాలక్ష్మి పూజ తో కార్యక్రమం ప్రారంభించి శ్రీ సహస్రాక్ష రాజరాజేశ్వరి అమ్మవారికి 26 వసంతాలు నిండిన సందర్భంగా అమ్మవారిని 108 పరివార దేవతలను సుగంధ జల కళిశాభిషేకం, షోడా శోపచారపూజ, లలితా సహస్రనామ పారాయణ, లలితా హెూమం ,జరిగాయి ఈ పూజలో పాల్గొన్న దేశవిదేశాలు భక్తులందరికీ ఉచితంగా అమ్మవారి రవిక వస్త్రం, శ్రీ యంత్రం, గాజులు, రక్ష గైకొని వారి ఉచిత అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరించారు. దేవిపురం లో ఫిబ్రవరి నెల 21 వ తేదీ మహాశివరాత్రి మహెూత్సవం సందర్భంగా అభిషేకం, కామాఖ్య కళ్యాణం, గిరి ప్రదక్షిణ, లింగోద్భవ కాలం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమములు నిర్వహిస్తున్నట్లు గురు అమ్మ అన్నపూర్ణమ్మ తెలియజేశారు. ఈ పూజ కార్యక్రమంలో శ్రీవిద్యా ట్రస్ట్ నిర్వాహకులు కందర్ప ప్రభాకర్, రమాదేవి, ట్రస్టు సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన పింఛన్లు తిరిగి ఇవ్వాలి

**- వృద్ధుల ప్రాణాలను కాపాడాలి ! - ఉప్పూడిలో వృద్ధుల ఆవేదన**

కాట్రేనికోన(తూ॥గో జిల్లా) : కాట్రేనికోనమండలం ఉప్పూడి గ్రామంలో 80సంవత్సరాలకు పైబడిన వృద్ధులకుఈనెల 1తేదీనుండి పించన్లు పంపిణీచేయ్యడంలేదు.దీంతోవారుతీవ్ర ఆందోళనచెందుతున్నారు.రకరకాలకారణాలతో గ్రామంలో పింఛన్లు పీకేసారని కూర్చుంటే లేవలేనివారికి పించన్ తీసివేయడం దారుణమని ఆవేదనవ్యక్తంచేస్తున్నారు.జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు నవరత్నాలు అదిఇదీ అనిచెప్పి అధికారంలోకిరాగానే చివరకు పించన్లు పీకేస్తారా అంటూ మండిపడ్డారు.తాము కళ్ళుకూడా కనిపించని ముసలిప్రాణులమనీపింఛన్లు తొలగిస్తే ప్రభుత్వకార్యాలయాలకుకూడా తిరగలేనిపరిస్థితి అని తమకు ఇచ్చే నెలవారీ పింఛన్లమీదే ఆదారపడి జీవిస్తున్నామనీ అన్నారు.తమకు ఇచ్చే పింఛన్లకూడా తమకు ఆసుపత్రిలో మందులకే చెల్లించడానికి సరిపోతుందని వృద్ధులు చెబు తున్నారు. పించన్లుతొలగించి తమ ముసలిప్రాణాలతో చెలగాటంఆడవద్దని తమకు తొలగించిన పింఛన్లువెంటనే తిరిగి ఇవ్వాలని 80సంవత్సరాల నిండిన బాధితులు కోరుకుంటున్నారు. వృద్ధులకు నెలవారీ పించన్ తొలగించినప్పటికీ అధికారులుకనీసం సమాచారం కూడా ఇవ్వలేదని తాముకోల్పోయిన పించన్ ఏవిధంగా పొందాలో తెలియని పరిస్థితి ఉందనీ వృద్ధులు అంటున్నారు. తమ పై రాజకీయ కక్షలు ఏమైనా ఉన్నాయ అనేది ప్రశ్నార్ధకంగా మారిందని బాదితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అలాగే భర్త పోయిన మహిళలకుసైతం పించన్లు పీకేసారు. ఈవిషయమై పంచాయతీ అధికారులును వివరణ అడగగా పించన్ కోల్పోయిన వృద్ధులు తగిన కారణాలతో పరిష్కారం అవుతుందనీ అంటున్నారు.ఎక్కువగా పొలం ఉందనివస్తే స్థానిక తహశీల్దారు వద్ద,కరెంటుబిల్లు ఎక్కువ వస్తే స్థానిక ఎలక్ట్రికల్ ఏఈవద్ద,నాలుగుచక్రాల వాహనాలు ఉన్నాయని వస్తే ఆర్టీవో వద్ద లెటర్ తీసుకురావాలని చెబుతున్నారు. అయితేకాట్రేనికోన మండలం ఉప్పూడి గ్రామంలో వృద్ధులకు తహశీల్ధారు అంటేనే తెలియదు.ఇక కరెంటుబిల్ ఎక్కువ వస్తే ఏమి చెయ్యాలో నాలుగు పొలం ఎక్కువ ఉంటే ఏమి చెయ్యాలో ఎలా తెలుస్తుందని ఊరిలో పలువురు ఆరోపిస్తున్నారు.దీనిపై పంచాయతీ కార్యదర్శి మూర్తి మాట్లాడుతూ పించన్లు కోల్పోయిన వృద్ధులు ఈనెల పదొవతేదిఅనగా సోమవారం నాటికి తమకు వివరాలు అందజేయాలని తమకు పైచెప్పిన వివరాలు అందిస్తే పించనుకోల్పోయిన వృద్ధులకు పించన్ మంజూరు చెయ్యడం జరుగుతుందని వివరణఇచ్చారు.అయితే వృద్ధులుమాత్రం ఇవేమీ నమ్మడంలేదు.


తమకు రాజకీయంగా పించన్లు తొలగించారేమో అన్నఅనుమానం వ్యక్తంచేస్తున్నారు. తమపై రాజకీయకక్షలే లేకపోతే తమపైవచ్చిన అధికపొలం, ఎలక్ట్రికల్ బిల్ , నాలుగు చక్రాలవాహనాలు తదితర వాటికి సంబందించి సంబంధిత శాఖఅధికారుల వద్దకు వెలితే వెంటనే స్పందించాలని తమకు న్యాయం చెయ్యాలని కోరుకుంటున్నారు.

# నులిపురుగులు నిర్మూలన మాత్రలు పంపిణీ



కంచరపాలెం : పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు నులిపురుగుల నిర్మూలన మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని ఎ.ఎన్.ఎం జి.బియా బాయి తెలిపారు. ఈ మేరకు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ 35 వ వార్డు పరిది జై ప్రకాష్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఉదయం చిన్నారులకు నులిపురుగులు నిర్మూలన మాత్రలు పంపిణీ చేసారు.ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు వీటిని వేయనున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యాశాఖ, అంగనవాడీ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖల సహకారంతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వార్డు ఆశా వర్కర్‌లు జి.కనక మహలక్ష్మి, ఎం.రమణమ్మ, ఎం. నాగమణి, బి.సంతోషి అంగన్వాడీ వర్కర్ స్థానికులు పాల్గొన్నారు.

# జగనాధస్వామిని దర్శించుకున్న దొరస్వామి



అచ్యుతాపురం : పూడిమడక మాఘపౌర్ణమి జాతర సందర్భంగా ఆదివారం బ్రాండిక్స్ భారత బాగస్వామి దొరస్వామి శ్రీ జగనాధస్వామిని దర్శించుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాఘపౌర్ణమి సందర్భంగా ప్రతి ఏట స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుం దన్నారు . బ్రాండిక్స్ సంస్థ ద్వారా రూ . లక్ష విరాళం అందించారు . ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చేపల వెంకటరమణ , వాసుపల్లి శ్రీనువాసరావు , పోలవరపు పారునాయుడు , మేరుగు నరసయ్య , గంగిరి రవి ,సూరాడ ధనరాజు , మేరుగు చిన్న , ఉమ్మిడి గంగయ్య తదితరులు ఉన్నారు .

## ఇండియా వుడ్ 2020కు
## ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి 20కి పైగా కంపెనీలు

తిరుపతి : బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్లో ఈనెల 27 నుంచి మార్చి 2వ తేదీ వరకూ అతిపెద్ద నాలెడ్జ్ షేరింగ్ షో నిర్వహించనున్నట్లు నార్న్‌బెర్గ్‌మెస్సే సీఈవో పీటర్ ఒట్టోమెన్ ఒక ప్రకటనలో తెలిపారు. నార్న్‌బెర్గ్‌మెస్సే ఆధ్వర్యంలో జరిగే ఈ 11వ ఎడిషన్లో ఫర్నిచర్ తయారీ యంత్రాలు, ముడి వస్తువులు, ప్యానెల్లు, హార్డ్‌వేర్, ఉపకరణాలు తదితర విడి భాగాలకు సంబంధించిన విజ్ఞానాన్ని పంచుకోవడానికి అత్యుత్తమ వేదికగా నిలుస్తోందని తెలిపారు. భారత ప్రభుత్వ మేక్ ఇన్ ఇండియా నినాదాన్ని ప్రతిబింభించేలా ఈ ఐదు రోజుల షో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

విశాఖపట్నం, హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ, అనంతపూర్, గుంటూరు, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, తిరుపతి ప్రాంతాల నుంచి 20 మందికి పైగా ప్రదర్శనకారులు ఈ షోలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఎలైట్ లామినేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, అర్చనాలోక్ ట్రేడింగ్ కంపెనీ, ఎన్ఆర్ సిఎన్సి తదితర సంస్థలు ఈ మెగా షోలో భాగంగా ఉన్నాయన్నారు. ఇండియావుడ్ 875 మందికి పైగా ఎగ్జిబిటర్లకు ఆతిథ్యం ఇవ్వనుందని తెలిపారు.



పోలాకి మండలం దీర్ఘాశి గ్రామానికి చెందిన మెండ జగ్గునాయుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో అతని చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి రూ. 65 వేలు మంజూరు చేయించి చెక్కు పంపిణీ చేసిన మంత్రివర్యులు ధర్మాన కృష్ణదాస్

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె.కె.రాజు



అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 32వ వార్డు అక్కయ్యపాలెం శ్రీనివాసనగర్లో గల బరెల్ గ్రౌండ్ మరియు అభిద్ నగర్ లో రజకుల దోబీ ఘార్డుకు 20లక్షల విలువగల అభివ ృద్ధి పనులకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జివియంసి అధికారులు 32వార్డు మాజీ కార్పొరేటర్ బానాల శ్రీనివాసరావు, బాబురావు, గోపి, పి.అప్పారావు, వెంకట్,రాజు,నీల బాబు,అలివేణి, ఇందు, గోపి, రమణ బాబు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ఆధునీకరణకు చర్యలు



కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు పరిది లో రహదారి ఆధునీకరణకు జీవీఎంసీ జోన్ -4 అదికారులు చర్యలు చేప ట్టారు. అందులో బాగంగా జోన్ -4 కమిషనర్ పి.సింహ చలం గ్రీన్ గార్డెన్స్ ప్రాంతంలో సోమవారం ఉదయం పర్యటించారు. ఆయా ప్రాంతల్లో రహదారిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని సహాయక టౌన్ ప్లానింగ్ అదికారి హరిబాబుకు ఆదేశించారు. తక్షణం రహదారి పై ఉన్న ఆక్రమణలు తొలగించి కల్వర్ట్ నిర్మాణం చేపట్టి రహదారి అధునీకరణ పనులు ప్రారంభిం చేవిధంగా చర్యలు చేపడతామని కమిషనర్ పి.సింహచలం తెలిపారు. ఆయన వెంట వర్క్స్ ఎఈ గుప్తా శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ తదితరులు వున్నారు.

# గీతం అంతర్ కళాశాలల పోటీలు ప్రారంభం



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పురషుల మరియు మహిళల పోటీలను సోమవారం గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభిం చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, గీతం స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు, సహయ డైరక్టర్‌లు శ్రీనివాసు, డి.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పోటీలకు విశాఖపట్నం, హైదరాబాద్, బెంగుళూర్ లనుంచి క్రీడాకారులు హజరయ్యారు. బాస్కెట్ బాల్ పురుషల మొదటి లీగ్ పోటీలో గీతం హైదరాబాద్ జట్టుపై గీతం విశాఖ జట్టు 65-40 స్కోర్‌తో విజయ సాధించిగా, రెండోలీగ్‌లో గీతం బెంగుళూరు జట్టుపై 49-29 స్కోర్‌తో హైదరాబాద్ జట్టు విజయం సాధించింది. చివరిలీగ్‌లో సహితం గీతం విశాఖ జట్టు 63-35 స్కోర్‌తో గీతం బెంగుళుర్ జట్టు పై విజయం సాధించి ప్రధమ స్థానంలో నిలిచింది. 20 ఓవర్ల పరిమిత క్రికెట్ లీగ్ పోటీలో గీతం బెంగళూర్ జట్టుపై గీతం హైదరాబాద్ జట్టు 40 పరుగుల తేడాతో విజయాన్ని నమోదు చేసింది.

## 'డైల్ యువర్ కలెక్టర్' కు ధన్యావాదములు

**- కలెక్టరు స్పందనపై సర్వత్రా ఆనందం**
**- డైల్ యువర్ కలెక్టర్ కు పది ఫోన్ కాల్స్**



విశాఖపట్నం : కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో తమ సమస్యలను చెప్పు కున్నట్లయితే వెంటనే పరిష్కారం అవుతున్నాయని జిల్లాలోని ప్రజలు ఫోన్ ద్వారా అభినందనలు తెలియజేస్తున్నారు. సోమవారం వచ్చిన మొదటి ఫోన్ కాల్ అనుసరించి అనకాపల్లి మండలం కొత్తూరు గ్రామం శారదా నగర్ నుండి ముత్యం సంధ్య ఎంతో సంతోషంతో ఫోన్ చేసి తమ గ్రామంలో డ్రైనేజీ సమస్య గూర్చి డైలీ యువర్ కలెక్టర్ కార్యక్రమం లో ఫిర్యాదు చేశానని వెంటనే నిధులు మంజూరు అయిందని నిన్ననే శంకుస్థాపన జరిగిందని ఆనందంగా చెబుతూ జిల్లా కలెక్టర్ కు ధన్యవాదములు తెలియజేసారు. అదేవిధంగా తుమ్మపాల గ్రామం నుండి లంక నూకరాజు ఫోన్ చేసి తన ఇద్దరు పిల్లలను చదివించుకునేందుకు ప్రభుత్వం వారు అమ్మబడి ఈ కార్యక్రమంలో రూ 15 వేల రూపాయలు తన భార్య ఖాతాలో అయ్యాయని దానికి కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని చెప్పాడు.

చోడవరం మండలం రామదేవుపాలెం గ్రామం నుండి హెచ్. చంద్రరావు ఫోన్ చేస్తూ తాను గ్రామ సచివాలయ పోస్ట్ కు ఎంపిక అయ్యానని ఇంటర్వ్యూ కూడా అయిందని నియామకపు ఉత్తర్వులు పంపించవలసిన దిగా అభ్యర్థించాడు. డుంబ్రిగూడ మండలం అరకు గ్రామం కురిడి మోహన రావు మాట్లాడుతూ తమ గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కరించ వలసిందిగా కోరారు. విశాఖపట్నం మద్దిలపాలెం నుండి జివిస్ భాస్కర్ ఫోన్ చేసి తమకు చెందిన భూములను అమ్మకొనుటకు ఎన్. ఓ. సి. కొరకు దరఖాస్తు చేశామని త్వరగా తమకు ధృవపత్రాన్ని జారీ చేయవలసిందిగా కోరారు. జిల్లా సహకార శాఖ అధికారి ఎన్.డి. మిల్టన్ ఫోను చేసిన వారికి సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పందన కార్యక్రమ పర్యవేక్షకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఫైలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు డివార్మింగ్ మాత్రలు పంపిణీ



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో జాతీయ ఫైలేరియా నిర్మూలన దినోత్సవంను పురస్కరించు కుని సోమవారం స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థినీ,విద్యార్థుల చే ప్రాంతీయ ఆరోగ్య కార్యకర్తలు,హెడ్ నర్స్ పార్వతి,సత్తిబాబు మరియు ప్రధానోపాధ్యాయులు డిఇసి మాత్రలు 2 మోతాదులు,అల్బెన్డజోల్ టాబ్లెట్ లను విద్యార్థులచే మింగింపజేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినీ, విద్యార్థులకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.పార్టీ సీనియర్ కార్యకర్త కొండపల్లి. అప్పారావు మాట్లాడుతూ దోమ కాటు వలన కలిగే భోధకాలు తదితర వ్యాధుల పట్ల పిల్లలు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దారా.వెంకటరమణ, దడాల.సతీష్. తాటిపాక.కృష్ణ,అల్లడ. సూరిబాబు, కొల్లు.చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# వనదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా ప్రత్యంగిరా హోమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఆదివారం మాఘ పౌర్ణమి సందర్భంగా క్షేత్ర రక్షకురాలైన వనదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు.దుష్ట శక్తులను రక్షించేది,శత్రువుల భాధల నుండి రక్షణ కొరకు సకల కార్యముల యందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవతా హోమాన్ని లోక శ్రేయస్సు కొరకు,సర్వజనహితం కొరకు దేవస్థానం వారు ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు.ముందుగా విఘ్నేశ్వరుని పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేద మంత్రాలను పారాయణము చేస్తూ హోమాన్ని చేసారు. అనంతరం వేద మంత్రోఛ్చారణలు,మంగళ వాయిద్యాలు నడుమ సుగంధ భరిత ద్రవ్యాలను షోడశోపచార పూజలు చేసి మహా పూర్ణహుతి సమర్పించారుఈ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు ఇంద్రగంటి.నరసింహా మూర్తి ఆద్వర్యంలో పురోహితులు చెళ్ళపిళ్ళ.ప్రసాద్ శర్మ,దేవులపల్లి.వెంకట్రావు,కొంపెల్ల.మూర్తి,కూచిభట్ల.ప్రసాద్ మరియు వేద పండితులు, వైదిక బృందం ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్, సూపరింటెండెంట్ కోటమర్తి.సతీష్ మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# సత్యదేవునికి ఘనంగా జన్మ నక్షత్ర పూజలు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి వాసుడైన శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి జన్మ నక్షత్రం మఖ సందర్భంగా సోమవారం శ్రీ స్వామి,అమ్మవార్లకు జన్మ నక్షత్ర పూజలను నిర్వహించారు.వేకువ జామున రెండు గంటలకు శ్రీ స్వామివారిని అర్చక స్వాములు సుప్రభాత సేవతో మేల్కొలిపి అభ్యంగ స్నానమాచరింపజేసారు.అనంతరం పంచామృత ములతో అభిషేకించి,నూతన పట్టు వస్త్రాలను ధరింపజేసి ప్రధాన ఆలయంలో మూలవరులకు మహన్యాసపూర్వక అభిషేకాలను చేపట్టారు.ఈ సందర్భంగా శ్రీ స్వామి,అమ్మవార్లను,ప్రధాన ఆలయాన్ని వివిధ సుగంధ భరితమైన పుష్పాలతో అలంకరించారు.శ్రీ స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా భక్తులకు ఉదయం 7 గంటలకు శ్రీ స్వామివారి దర్శనమునకు అనుమతించారు. ఉదయం 9 గంటలకు యాగశాలలో ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి.సత్యనారాయణ ఆద్వర్యంలో వేద పండితులు,అర్చక స్వాములు ముత్య.సత్యనారాయణ తదితరులు ఆయుష్య హోమం మొదలు పెట్టి 11 గంటలకు పూర్ణహుతి గావించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో వి.త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్,ఏసి ప్రసాద్, పిఆర్వో కొండలరావు,సూపరింటెండెంట్లు అనకాపల్లి.ప్రసాద్,లక్ష్మణస్వామి,గొల్లు.సత్యనారాయణ,కోటమర్తి.సతీష్,ఆలయ పర్యవేక్షణ అధికారి పోల్నాటి.లక్ష్మీనారాయణ మరియు అధిక సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు. చతుర్వేద పండితులు వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదములు పంపిణీ చేసారు.

## ఫించనుదారుల సమస్యల పరిష్కారానికి కృషిచేసిన సిబ్బందిని సత్కరించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం: జి.వి.యం.సి లో నూతనంగా ప్రవేశపెట్టిన సిఎఫ్ఎమ్ఎస్ పద్దతి ద్వారా సుమారుగా 2000 మంది పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికీ ఫించను మంజూరు అయ్యేందుకు కృషి చేసిన జివిఎంసి కమిషనర్‌ను జివిఎంసి ఫించనుదారుల అసోసియేషన్ వారు కలసి కృతజ్ఞతలు తెలిపారు.

పదవీవిరమణ చేసిన వారి ఫించను మంజూరుకు తగు శ్రద్ధ చూపి, సమస్యను పరిష్కారానికి దృష్టి పెట్టిన ఎ అండ్ ఓ విభాగపు పర్యవేక్షకురాలు శ్రీమతి వై.మంజుల మరియు బేత శ్రీనివాసరావు సీనియర్ సహాయకులను కమిషనర్ ఈ సందర్భంగా దుశ్శాలువాతో సత్కరించారు.

# అర్జీలు తక్షణమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ వి వినయ్**



విశాఖపట్నం : స్పందనకు వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్లు ఎల్.శివ శంకర్, ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం శ్రీదేవి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. స్పందన కార్యక్రమంలో 958 అర్జీలను స్వీకరించారు.

## సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో.. పేవరల్డ్ డిజిటల్ ఫైనాన్షియల్ సర్వీసుల్లో పెరుగుదల

విశాఖపట్నం : భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రాలలో ఒకటైన ఆంధ్రప్రదేశ్‌లో సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో పేవరల్డ్ విస్తరిస్తోందని పేవరల్డ్ సీవోవో ప్రవీణ్ ధాబాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని చిల్లర వ్యాపారుల విశ్వాసాన్ని చూరగొనడానికి ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల ప్రాథమిక లావాదేవీల కోసం ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన అవసరం లేదన్నారు. పేవరల్డ్ రిటైలర్ దుకాణంలోకి వెళ్తే.. అక్కడ మా రిటైలర్ అన్ని ఆర్థిక సేవలను చేపట్టడానికి సహాయం చేయనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ 2500 ట్రాన్సక్షన్స్‌ను జరుగుతున్నాయని, ఇవి ప్రతినెలా 25 శాతం పెరుగుతున్నాయని తెలిపారు. రుణాలు, బీమా లేదా టికెటింగ్ ఏదైనా సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవితాలను సరళతరం చేయనున్నామని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని సెమీ అర్బన్, గ్రామీణ ప్రజలు రోజుకు 300 ఆధార్ - ఎనేబుల్డ్ పేమెంట్ లావాదేవీలు చేస్తున్నారని పేవరల్డ్ డేటా చూపిస్తోందన్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతోందన్నారు. రోజుకు 8900 ట్రాన్సక్షన్‌లు జరుగుతున్నాయని తెలిపారు. రెండు లక్షల 23 వేల 500 మంది చిల్లర వ్యాపారులు నమోదు చేసుకోవడంతో పేవరల్డ్ ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలను కవర్ చేస్తోందన్నారు.

# జాబ్‌మేళాకి విశేష స్పందన

నర్సీపట్నం: దివిస్ లేబరేటరీ సంస్థ ఆధ్వర్యంలో నర్సీపట్నం ఎంఎల్ఎఎస్ డిగ్రీ కళాశాలలో సోమవారం జరిగిన పూల్ కనెక్ట్ డ్రైవ్‌కు విశేష స్పందన వచ్చింది. ఈ డ్రైవ్‌కు ఎంఎల్ఎఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు మాత్రమే కాకుండా నర్సీపట్నం పరిసర ప్రాంతాల నుండి 89 మంది మంది విద్యార్థులు హాజరు అయ్యారు. సంస్థ వారు 36 మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందని కళాశాల చైర్మన్ మీసాల సుబ్బన్న, ప్రిన్సిపాల్ పి.తాతబ్బాయి తెలియజేశారు.

## అమలాపురంలో "ఇస్కాన్ రాజమండ్రి సంస్థ" వారి అవుట్‌పోస్టు ప్రారంభం

అమలాపురం,: అమలాపురంలో "ఇస్కాన్ రాజమండ్రి సంస్థ" వారి కార్యక్రమాలు జరగాలనే ఉద్దేశంతో అవుట్‌పోస్టును ప్రారంభించామని,దీనిలో బాగంగా ఇస్కాన్ కెన్యా,సౌత్ ఆఫ్రికా దేశాల్లో ప్రచారకార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి శ్రీశ్రీశ్రీ త్రిదండి రామ గోవింద స్వామి మహారాజ్ అమలాపురం రావడం జరిగిందని సంస్థ సభ్యులు తెలిపారు. మంగళవారం(11-02-2020) సాయింత్రం నాలుగు గంటల నుండి నగరసంకీర్తన స్థానిక గడియార స్థంభం దగ్గర ప్రారంభం శ్రీకృష్ణ లీలామృత ప్రవచనం, హరినామ సంకీర్తన,సాంస్కృతిక కార్యక్రమాలు మహాప్రసాద్ వితరణ జరుగుననితెలిపారు. ఈకార్యక్రమాలు శ్రీవాసవికన్యాకా పరమేశ్వరి వైశ్య సంఘపచ్చిగోళ్ళ జనార్థనరావు కళ్యాణ మండపము నందు జరుగునని తెలిపారు. భక్తులు అందరూ యుగధర్మం అయిన హరినామ సంకీర్తన మన మరియూ స్వీకరించ వలసిందిగా కోరుచున్నామన్నామని తెలిపారు.

# 'పరిపాలన రాజధానిగా విశాఖను స్వాగతించాలి'

## సీనియర్ జర్నలిస్టు రమణమూర్తి

విశాఖపట్నం: పరిపాలన రాజధానిగా విశాఖను ప్రతిఒక్కరూ స్వాగతించాలని సీనియర్ జర్నలిస్టు రమణమూర్తి ప్రజలను కోరారు. రాష్ట్ర అభివ ృద్ధి వికేంద్రీకరణకు మద్దతుగా.. పరిపాలన రాజధాని ఏర్పాటును బలపరచడంతో పాటు త్వరితగతిన ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌ను ఏర్పాటు చేయాలని విశాఖ ఆంధ్రయూనివర్శిటీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల విభాగం ఆధ్వర్యంలో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆయనతో పాటు ప్రొఫెసర్లు డాక్టరు ప్రేమానందం, డాక్టర్ సరున్ రాజు, వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు బి. కాంతరావు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు రమణమూర్తి మాట్లాడుతూ.. పరిపాలన రాజధాని ఏర్పాటుతో విశాఖకు, ఉత్తరాంధ్రకు మరింత మేలు జరుగుతుందని తెలిపారు. కాగా అమరావతి రైతులు చేసిన త్యాగమేమిటో ప్రజలకి చెప్పాలన్నారు. భూములతో వ్యాపారం చేసి త్యాగాలు చేశామనడం సరికాదన్నారు. అమరావతి ప్రాంతాన్ని అభివ ృద్ధి చేస్తామని ప్రభుత్వం చెప్పిన తర్వాత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కి వేలాది మంది భూములిచ్చి త్యాగాలు చేశారని, ఉత్తరాంధ్రకు మేలు జరిగే పరిపాలన రాజధాని నిర్ణయానికి ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలన్నారు. విశాఖ రాజధానిగా మారితే ఉద్యోగ, ఉపాధి కల్పన పెరిగి నిరుద్యోగ సమస్య తగ్గుతుందని ఆయన వివరించారు. ఇక ప్రొఫెసర్ ప్రేమానందం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని మేధావులుగా మనమంతా మద్దతు పలకాలన్నారు. అధికార వికేంద్రీకరణ ద్వారనే రాష్ట్రమంతా సమాన అభివ ృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఒక వర్గానికి మేలు చేయడం కోసమే అమరావతి పేరుతో ఉద్యమాలు చేస్తున్నారని ఆయన అన్నారు. డాక్టర్ సరున్ రాజు మాట్లాడుతూ విశాఖలో పరిపాలన రాజధానిని స్వాగతించాలన్నారు. విశాఖ పరిపాలన రాజధానిని అడ్డుకునేవాళ్లంతా చరిత్రహీనులుగా మిగిలిపోతారన్నారు. వెనుకుబాటుకు గురైన ఉత్తరాంధ్రకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం ఒక వరం లాంటిదని, విశాఖను పరిపాలన రాజధానిగా ఏర్పాటు చేయాలన్న సీఎం జగన్ నిర్ణయాన్ని బలపరుస్తున్నామని ఆయన తెలిపారు.

# బలవంతపు భూసేకరణ సరి కాదు

**- ధనవంతుల భూములు పదిలం**
**- సన్న, చిన్నకారు, దళితుల భూమిలే కావాలా**
**- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న సిపిఎం నాయకులు**

దేవరాపల్లి : ఇల్లుస్థలాలు పేరు చెప్పి పేదలు భూములను ప్రభుత్వ అడ్డు గోలుగా లాక్కోవడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న ప్రభుత్వ అధికారులను ప్రశ్నించారు. ఆదివారం కాశీపురం గ్రామసమీపంలో ఇల్లు స్థలాలు కోసం సరుగుడు తోటతో ఉన్న భూమిని రెవెన్యూ అధికారులు దౌర్జన్యంగా తోటను నరికి వేసిన స్థలంన్ని వెంకన్న పరిశీలన చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కి రాష్ట్రంలో 25 లక్షలు మందికి ఇల్లు స్థలాలను ఇవ్వాలని నిర్ణయం చేయడం జరిగిందని,పేదలకు ఇల్లు స్థలాలను ఇవ్వటం మంచిదని ,కాని దీనిపేరు చెప్పి తరత రాలుగా సన్న, చిన్న కారు రైతులు ధళితులు, గిరిజనుల సాగుల్లో ఉన్న భూములను లాక్కోవడం సరియైనది కాదని తెలిపారు. ప్రభుత్వంకు భూమి అవసరం అయితే 2013 భూసేకరణ ప్రకారం సాగులో ఉన్న రైతులకు నష్ట పరిహారం చెల్లించి, భూములు తీసుకోవాలని ఇలా బలవంతగా లాక్కోవడం చట్టవ్యతిరేకమైన చర్య అని అన్నారు. ప్రభుత్వ భూమిని పేదలు గాని, రైతు అక్ర మించుకుంటే మూడు సంవత్సరాల్లో పట్టా ఇవ్వాలని అలా పట్టా ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ తత్సారాం చేసి పట్టాలు లేవు కాబట్టి బలవంతంగా భూములు లాక్కొంటామని చెప్పడం దారుణం అన్నారు. బోయిలకింతాడలో ఇదేవిదంగా రైతు చెరుకు తోట వేసుకుంటే బలవంతంగాతీసుకున్నారని తెలిపారు. దేవరాపల్లి మండలం లోని ధనవంతులు, భూస్వాములు అక్రమనలో ఉన్న భూములు మాత్రం తీసుకోవటం లేదని పైగా ఆభూములుకు రెవెన్యూ అధికారులు కాపాల దారులుగ వ్యహరించటం జరిగిందని తెలిపారు.గతంలో ని 22%ూ% ప్రభుత్వ భూములు జాబితా ప్రభుత్వం తాయారు చేయడం జరిగిందని తెలిపారు. ఆభూములు అన్ని ధనవంతులు చేతుల్లో ఉన్నాయని తెలిపారు. వాటి జోలికి అధికారులు పోవడంలేదని అన్నారు. ల్యాండ్ పూలింగు పేరు చెప్పి విశాఖపట్నం చుట్టు పది మండలాల్లో 54గ్రామాల్లో 6,116 ఎకారాలు పేదలు ధలితులు గిరిజనులు, భూములు తీసుకుంటుందని అక్కడరైతులు పెద్ద ఎత్తున ఆందోళన చెసి అడ్డు కుంటున్నారని తెలిపారు. ప్రతి పక్షంలో ల్యాండ్ పూలింగు కు వ్యతిరేకత తెలిసిన నేటి పాలక పార్టీ అదే ల్యాండ్ పూలింగ్ ను అమలు చేయడం విడ్డూరంగా ఉందని తెలిపారు. పైగ రాజధాని ప్రాంతంలో గతప్రభుత్వం తీసుకున్న ప్రభుత్వ భూములను తిరిగి ఇచ్చే స్తామని ప్రకటన చేసి విశాఖ జిల్లాలో బలవంతపు భూసేకరణ చేయడం అంటే పేదలు గొంతుకోస్తున్నారని తెలిపారు. ప్రభుత్వంకు అవసరం అయితే 2013 భూసేకరణ ప్రకారం భూములు తీసుకోవాలని అడ్డగోలుగా తీసుకోవటంవలన ప్రభుత్వం పై మరింత వ్యతిరేక త పెరగడం తప్ప ప్రయాజనం లేదన్నారు. వెంటనే పేదలు భూముల ను తీసుకోవటం సరియైనది కాదని వెంటనే తిరిగి భూములు పేదలకు అప్పగించాలని డిమాండ్ చేసారు.

# స్పందన దరఖాస్తులకు తగు పరిష్కారం

నర్సీపట్నం: స్పందనలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తగు పరిష్కారం చేయడం జరుగుతుందని నర్సీపట్నం ఆర్డీవో కె. లక్ష్మీ శివజ్యోతి తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనలో భాగంగా సోమవారం 28 అర్జీలు వచ్చాయి. అధిక సంఖ్యలో ఇళ్ల స్థలాలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయి. చాలా కాలం నుండి తాము సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్థలాల పంపిణీ నిమిత్తం సేకరిస్తున్న నేపథ్యంలో సంబంధిత భూములలో ఉంటున్న నివాసితులు వాటిని నిలిపివేయాలని కోరుతూ అధిక సంఖ్యలో తమ అర్జీలను ఆర్డీవోకు సమర్పించారు. కోటవురట్ల మండలం అన్నవరం గ్రామస్తులు గ్రామానికి సమీపంలో ఉరవకొండలో ఇళ్ల స్థలాల పంపిణీ కొరకు భూమిని సేకరించారని, కానీ ఆ ప్రదేశంలో ఎటువంటి మౌలిక వసతులు లేవని కాబట్టి వేరే ప్రాంతాలలో తమకు స్థలాలను కేటాయించాల్సిందిగా కోరారు. రావికమతం మండలం టి.అర్జాపురంకు చెందిన రాజానా గున్నమ్మ దరఖాస్తులో తన కొడుకులు తహశీల్దార్ కార్యాలయానికి తాను మరణించినట్లు తప్పుడు సమాచారం ఇచ్చి తన పేరున ఉన్న భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు తీసుకున్నారని వారిపై తగు చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాల్సిందిగా కోరారు.

# ఆనందపురం మండలంలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన






ఆనందపురం : సోమవారం ఆనందపురం మండలంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ ముత్తంశెట్టి శ్రీనివాస రావు సోమవారం శంఖుస్థాపన చేశారు.. బి.పి కల్లాలు, చిన్న వెంకట పాలెం, కుసులవాడ, గొట్టిపల్లి గ్రామాలలో రూ.3 కోట్ల 10 లక్షలతో శంఖుస్థాపన చేశారు. ఇందులో భాగంగా మంత్రి అవంతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన రెడ్డి అమలుచేసిన అమ్మఒడి, పింఛన్లు, నిరుపేదలకు పక్కా గృహాలు, వంటి నవరత్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా పెన్షన్లు, అమ్మఒడి జాబితాలో ఎవరివైనా పేరు నమోదు కాకపోతే అధికారులతో సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. అధికారులు మరియు కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు.

బడుగు, బలహీన వర్గాల వారికి ఇంగ్లీష్ మీడియం అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. ఉన్నత విద్యలు చదివేందుకు ఇంగ్లీష్ మీడియం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అసభ్యకర పోస్టింగ్‌లు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**దిశ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన తెదేపా శాసనసభ్యురాలు ఆదిరెడ్డిభవానీ**




రాజమండ్రి : రాజమహేంద్రవరం సిటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ పై సోషల్ మీడియాలో అసభ్యంగా పోస్టింగ్స్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దిశ పోలీస్ స్టేషన్ డిఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత , ఎమ్మెల్యే వేగుళ్ళజోగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, పెందుర్తి వెంకటేష్ , గుడా ప్రధమ చైర్మన్ గన్నికృష్ణ ,మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితరులు.

# నూతన అన్వేషణలపై మేధోహక్కులు దేశప్రగతికి దోహదం

## గీతంలో ఎన్ఆర్‌డిసి ఛైర్మన్ పురుషోత్తం



సాగర్‌నగర్ : పరిశ్రమలలోని ఆర్ అండ్ డి విభాగాలలో, విద్యాలయాలలో జరిగే పరిశోధనలు, అన్వేషణలపై మేధోహక్కులను పొందడం దేశ ప్రగతికి దోహదపడుతుందని నేషనల్ రీసెర్చి డవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఎన్ఆర్‌డిసి) ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ హెచ్.పురుషోత్తం పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా, ఎన్ఆర్‌డిసి, ఆధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ, డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ సోమవారం తేది:10-2-2020న సంయుక్తంగా నిర్వహించిన పోటీ ప్రపంచంలో మేధోహక్కుల పరిరక్షణ జాతీయ స్థాయి కార్యశాలకు ఆయన ముఖ్యఅతిధిగా హాజర య్యారు. మేధోహక్కులపై అవగాహన లోపిస్తే ప్రపంచ వాణిజ్యంలో వెనకే ఉంటామన్నారు. ఈ విషయంలో అమెరికా వంటి దేశాలు వాణిజ్య ఒప్పందాలను, భారతలో మేధోహక్కుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను నిశితంగా గమనిస్తున్నాయని తెలిపారు.

ఈ కారణంగా దేశంలో మేధోహక్కుల పరిరక్షణపై నూతన జాతీయ విధానాన్ని ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. నూతన ఆవిష్కరణలును ప్రోత్సాహించ డానికి ముఖ్యంగా స్టార్టప్‌ల ఏర్పాటుకు 10వేల కోట్ల రూపాయలతో ప్రత్యేక నిధి ఏర్పాటై నదన్నారు. పన్నురా యితీలు, రుణాలు మంజు రు ద్వారా నూతన ఆవిష్కరణలకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. విశాఖ ప్రాతీయ ఎన్ఆర్‌డిసి కేంద్రం నుంచి 45 పేటెంట్లు నమోదు కాగా అందులో 15 గీతం విశ్వవిద్యా లయం నుంచి ఉన్నాయన్నారు.

గీతం అద్యక్షులు ఎమ్.శ్రీభరత్ మాట్లా డుతూ నూతన ఆవిష్కరణలను విద్యాలయాలు ప్రోత్సహించే వాతావరణం అవసరం అన్నారు. మేధోహక్కులను గౌరవించడం, కాపీ రైట్ చట్టాలను ఉల్లంఘించుకుండా నిజాయితితో వ్యవహరించగలగితే దేశంలో పేటెంట్ హక్కులు కోసం ధరఖాస్తు చేసుకునే వారి సంఖ్య పెరుగుతుందన్నారు. గీతంలో నెలకొల్పిన ఇన్నోవేషన్ హబ్ ద్వారా 135 నూతన ఆవిష్కరణలను విద్యార్థులు నమోదు చేశారని తెలిపారు. విభిన్న ఆలోచనలు గల విద్యార్థులు బృందాలుగా ఏర్పడి స్టార్టప్‌ను నెలకొల్పే విధంగా ప్రోత్సాహిస్తామన్నారు.

గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలను వ్యాపార వస్తువుగా మార్చుకోవడానికి ముందుగా మేధో హక్కులను పొందటం తప్పనిసరి అన్నారు. గీతం విశ్వవిద్యాలయంలో వెంచర్ డవలం మెంట్ సెంటర్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సాహించనున్నట్లు తెలిపారు. దీనికి బోస్టన్‌కు చెందిన నార్త్‌ఈస్టర్న్ విశ్వవిద్యాలయం సహకారం తీసుకుంటున్నామన్నారు.

కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ ఎ.అనితారావు, ఎన్ఆర్‌డిసి విశాఖ మేనేజర్ డాక్టర్ బి.కె.సాహు, ఎపి ఇన్నోవేషన్ సొసైటీ ప్రతినిధి సి.హెచ్.లావణ్య, డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ ఐ.సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించండి

## విశాఖ రూరల్ ఎస్పీ బాబూజీ అట్టాడ



విశాఖ రూరల్: జిల్లా పోలీస్ కార్యాలయం లో రూరల్ ఎస్పీ బాబూజీ అట్టాడ స్పందన (పబ్లిక్ గ్రీవెన్స్) లో భాగంగా బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం జిల్లా ఎస్పీ వారి వద్దకు 18 ఫిర్యాదులు వచ్చాయి. తక్షణం పరిష్కారమయ్యే ఫిర్యాదులను జిల్లా ఎస్పీ పరిశీలించి సంబంధిత అధికారులతో వీడియో (Live Video Streaming) ద్వారా ఫిర్యాదుదారులు ముందే సంప్రదించి, తక్షణ చర్యలు కై ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయంలో మరియు జిల్లా ఎస్పీ కార్యాలయంతో కలిపి మొత్తం 34 (18+16) ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, మోసం తదితర మొదలైన ఫిర్యాదులు అందా యి. స్పందన కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారులు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.



ఏడీజిగా పదోన్నతి లభించిన నగర పోలీస్ కమిషనర్ ఆర్.కె. మీనాను సోమవారం విశాఖ వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో సీపీగా చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పింఛన్లు అందాలి

- సచివాలయాలను పటిష్టం చేయాలి
- ల్యాండ్ పూలింగ్ పై తప్పుడు ప్రచారాలు తగదు
- అర్హత గల ప్రతి పేదవాడికి ఇళ్ళు యిస్తాం
- కరోనాపై జిల్లా వైద్యశాఖ అప్రమత్తం
- పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు





విశాఖపట్నం : జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందే విధంగా చర్యలు తీసుకోవాలని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. సోమవారం సర్క్యూట్ హౌస్‌లో విఎంఆర్‌డిఎ అధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీనివాసరావుతో కలిసి పింఛన్ల పంపిణీ, ల్యాండ్ పూలింగ్, 'కరోనా' సంసిద్ధత పై రెవెన్యూ, జీవీఎంసీ, అధికారులతో మంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు. వివిధ కారణాలపై నిలిపివేసిన పింఛన్లను యుద్ధప్రాతిపదికన సర్వే చేయించి 15వ తేదీ నాటికి నిజమైన అర్హులందరితో జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు వాలంటీర్లు, సచివాలయాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ ఎటువంటి లోపాలకు, అనుమానాలకు తావు ఇవ్వకుండా లబ్ధిదారుల గుర్తింపు జరగాలన్నారు. అపోహలకు లోనైన లబ్ధిదారులకు ఊరటనిచ్చే విధంగా చర్యలు ఉండాలన్నారు. ప్రజాప్రతినిధుల సలహాలను కూడా తీసుకుని మంచి చెడ్డలను బేరీజు వేసుకోవాలి అన్నారు. జిల్లాలో ప్రతి నెల 4,08,457 పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని దానికి నెలకు సుమారు రూ.98 కోట్ల 40లక్షలు చెల్లించడం జరుగుతుందని చెప్పారు. 38, 771 మందికి ఫిబ్రవరి నెల నుండి కొత్త పింఛన్ లు మంజూరు చేశామని, వీటికి నెలకు 85 లక్షల రూపాయలు ఖర్చవుతుందని తెలిపారు. పింఛన్లలో లోపాలను తక్షణం గుర్తించి సరి చేయాలి అన్నారు. పేదలందరికీ ఇల్లు కార్యక్రమానికిగాను పూలింగ్ పద్ధతిలో చేపట్టిన భూసేకరణ వెంటనే పూర్తి చేయాలన్నారు. నగర పరిధిలోని 10 మండలాల్లో 4,200 మంది రైతుల వద్ద నుండి 3,100 ఎకరాల భూమిని పూలింగ్ చేస్తున్నట్లు అధికారులు తెలియజేయగా వారందరికీ ల్యాండ్ పూలింగ్ యాజమాన్య ధ్రువపత్రాలను (LPOC) ఇవ్వాలన్నారు. పేదలకు ఇళ్ల కోసం భూసేకరణ చేస్తుంటే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారని మంత్రి ముత్తంశెట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని ఆయన అన్నారు.

చైనాలో ప్రారంభమై ప్రపంచాన్ని భయపడుతున్న కరోనా వైరస్ పై జిల్లాలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ మాట్లాడుతూ నిలిపివేసిన కార్డులపై అధికారులు ఇంటింటి సర్వే చేపడుతున్నారని వీలైనంత వేగంగా అర్హులను గుర్తించి అందరికీ పింఛను ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ల్యాండ్ పూలింగ్ విషయంలో రైతులు సానుకూలంగా స్పందిస్తున్నారని చాలామంది స్వచ్ఛందంగా వచ్చి తమ భూములు ఇచ్చేందుకు అంగీకారం తెలుపుతున్నారని చెప్పారు. కరోనా వైరస్ పై యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని అన్ని జాగ్రత్తలను చేపట్టామని చెప్పారు. ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రి లో 25 పడకలు కేజీహెచ్ లో 20 పడకల వార్డులను, అవసరమైన సిబ్బంది వైద్యులు వైద్య పరికరాలు మందులతో సిద్ధంగా ఉంచామన్నారు. పోర్టు, ఎయిర్పోర్టు లలో విదేశాలనుండి వచ్చే ప్రయాణీకులను పరీక్ష చేస్తున్నట్లు చెప్పారు. నగర పరిధిలో వైరస్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేస్తూ 40 హోర్డింగ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో విఎంఆర్‌డిఎ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, అడిషనల్ కమిషనర్, పిడిడిఆర్‌డిఎ విశ్వేశ్వరరావు, యుసిడి పిడి యాదగిరి శ్రీనివాస రావు, కేజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున్, జి.వి.ఎం.సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాస్త్రి, జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ నాయక్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వైకాపా నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, సమన్వయకర్తలు కెకె.రాజు, అక్కరమాని విజయనిర్మల, సత్తి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దశలవారీగా మద్యనిషేధం

## రాష్ట్ర మద్య విమోచన ప్రచార కమిటీ అధ్యక్షులు వి. లక్ష్మణ్ రెడ్డి




విశాఖపట్నం : మద్యాన్ని దశలవారీగా నిషేధం విధించుటకు రాష్ట్ర ప్రభుత్వం మంచి చర్యలు చేపట్టిందని రాష్ట్ర మద్యపాన విమోచన ప్రచార కమిటీ అధ్యక్షులు వి. లక్ష్మణ్ రెడ్డి వెల్లడించారు. సోమవారం రాంనగర్ లోని ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యాన్ని దశలవారీగా నిషేధం విధించుటకు రాష్ట్ర ప్రభుత్వం మంచి చర్యలు చేపట్టింది పేదరికం రాష్ట్రంలో కొనసాగడానికి మద్యమే కారణం డీ అడిక్షన్ కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. మారు తున్న ఈ సమాజంలో మహిళలు, పురుషులతో సమానంగా పోటీపడుతున్నారన్నారు. మద్యం ప్రవహిస్తే పేదరికం కొనసాగుతుందని, మద్యం తగ్గిస్తే పేదరికాన్ని తగ్గించే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పేదరికం ఈ రాష్ట్రం లో కొనసాగడానికి కారణం మద్యమే అన్నారు. ఇంట్లో బాగా చదువుకొనే వారుంటే తండ్రి, అన్న, తమ్ముళ్లకు మద్యంపై అవగాహన కల్పించవచ్చని తెలిపారు. మద్యం వలన ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోవడమేనన్నారు. మహిళల్లో అక్షరాస్యత శాతం బాగా ఉంటే రాష్ట్రం బాగుపడుతుందని ఆయన వివరించారు. వ్యసనాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. గత యేడాది రాష్ట్రంలో లక్షకు పైగా బెల్ట్ షాపులు ఉండేవని, వాటన్నిం టిని ప్రభుత్వం తీసివేసిందని ఆయన చెప్పారు. మద్యపానం మానితే అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. గత ఏడాది రూ.40 వేల కోట్ల విలువైన మద్యాన్ని వినియోగించారని, అందులో రూ.35 వేల కోట్లు పేదలు ఖర్చు చేసినట్లు ఆయన వివరించారు. మద్యం వినియోగంపై సర్వేలో మొదటి 5 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటని, రాష్ట్రంలో 47 లక్షల మంది మద్యానికి అలవాటు పడితే, 13 శాతం మంది వ్యసనపరులుగా మారారని పేర్కొన్నారు. చిన్న వయసులో మద్యానికి అలవాటు పడినవారు వ్యసనపరులుగా మారుతున్నారని, ఎన్నికల సమయంలో మద్యాన్ని కొంత మంది పంపిణీ చేయడం వలన మద్యానికి అలవాటు పడినవారు ఉండటం బాధాకరమన్నారు. రాజకీయ పార్టీలు చక్కటి సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 13 డీ అడిక్షన్ కేంద్రాలు ఉన్నాయని, ఇందులో మూడు వేల మంది ఉన్నారని తెలిపారు. ఆల్కహాల్ అనానిమస్ సంస్థ ప్రచారానికి సహకరించుటకు ముందుకు వచ్చిందని, డీ అడిక్షన్ కేంద్రాలు బాగా పనిచేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ సహకరించాలన్నారు. డీ అడిక్షన్ కేంద్రం విశాఖపట్నంలోని కె.జి.హెచ్.లో ఉందన్నారు. మద్య నిషేధంపై ఉల్లంఘనలు ఉంటే 14500 టోల్ ఫ్రీ నంబరుకు తెలియజేయవచ్చని తెలిపారు. బీహార్ రాష్ట్రంలో సంపూర్ణ మద్య నిషేదం అమలు జరుగుతుందని, మద్య పాన నిషేదం వలన ఆ రాష్ట్రంలో చాలా మార్పు వచ్చిందన్నారు. కుటుంబాల్లో హింస లేకుండా ఆనందంగా ఉంటారని తెలిపారు. మంచి సమాజం ఎక్కడైతే ఉందో అక్కడ మద్య నిషేధం ఉంటుందని పేర్కొన్నారు. నాటుసారా, మద్యం మానవుని ఆరోగ్యాన్ని హరిస్తుందని చెప్పారు. అక్షరాస్యత ఎక్కడ ఎక్కువగా ఉంటుందో అక్కడ బాల్య వివాహాలు ఉండవని తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఉప కమీషనర్ టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఇంటి వద్ద నాన్నకు, అన్నయ్యకు, తమ్ముళ్లకు, బంధువులకు మద్యం వలన కలిగే అనర్థాల గూర్చి అవగాహన కల్పించాలని సూచించారు. మద్యపాన నిషేధం కార్యక్రమం నవరత్నాల్లో భాగమన్నారు. ఇపిడిసియల్ సంచాలకులు కె. రాజ బాపయ్య మాట్లాడుతూ మహిళా విద్యార్థుల మాటలను నాన్న, అన్నయ్య, తమ్ముళ్లు వింటారని, విద్యార్థులే బాధ్యత తీసుకొని తమ కుటుంబాల్లో మద్య నిషేదానికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీన్ వేలీ అధ్యక్షులు ఉమారాజ్ మాట్లాడుతూ మద్యం వలన మహిళలు బాగా నష్టపోతున్నారని, విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడకూడదని పిలుపునిచ్చారు. మద్యం వలన హత్యలు, రోడ్ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. సహాయ కమీషనర్ భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్స్ బి.వి. లక్ష్మి, కుమార్, డీన్ వెంకటయ్య, తదితరులు మాట్లాడారు.

# అప్పన్నను దర్శించుకున్న విశాఖ పోలీస్ కమిషనర్ ఆర్.కె. మీనా



సింహాచలం: సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహ లక్ష్మీనారసింహ స్వామి వారిని విశాఖ పోలీస్ కమిషనర్ ఆర్.కె. మీనా కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వీరికి అలయ ఈఓ ఎం వేంకటేశ్వర రావు మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగా, అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ కార్యనిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు.

# భారత ఉప రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు



విశాఖపట్నం : భారత ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడుకు విశాఖపట్నం విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. విశాఖపట్నంలో 8, 9వ తేదీలలో పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం కిర్లంపూడి లే అవుట్ లోని స్వగృహం వద్ద ఆయన పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం బయలుదేరి విమానాశ్రయానికి చేరుకుని ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరారు. వీడ్కోలు పలికిన వారిలో జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, తూర్పు నావికాదళాధిపతి వైస్ అడ్మిరల్ అతుల్ కుమార్ జైన్, నగర పోలీసు కమిషనర్ రాజీవ్ కుమార్ మీనా, శాంతి భద్రతల డిసిపి బి. ఉదయ్ భాస్కర్, విశాఖపట్నం ఆర్డీవో పెంచల కిషోర్, తహసిల్దార్ బి.వేలంగి రాణి, తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com